ఆయుర్వేద ఇంజెక్షన్లు
అఖిల భారతి ఆయుర్వేదిక్ కాంగ్రెస్‌వారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
ది అదాలో ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్,
ప్రతాప్‌గంజ్, బరోడా.

ఆంధ్రపత్రిక

320539

ఉత్తమమైన రకము! చౌకధర!!
నిప్పుపెట్టెలు
మంచికమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
SOUTHERN INDIA MATCHES MFG. CO., (Regd.) CLOSEPET.

The Andhra Patrika, Madras. } Regd No. M 1118 Vol 34 No. 239 SATURDAY 20th DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

గడువుపూర్తిఅయ్యేలోపున హైదరాబాదు భారతసమాఖ్యలో చేరిపోగలదు

నిజాం విషయమై సంస్థానశాఖా మంత్రి సర్దార్ పటేల్ విస్పష్టప్రకటన

సంస్థానప్రజల బాధ్యతాయుతప్రభుత్వ స్థాపక సబబైనదని ఉద్ఘాటన

కార్మికులకు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వారికి అధినివేశ ఉపప్రధాని హెచ్చరిక

జయపూర్, డిసెంబరు 18 :" భారతదేశంలో అయిదువందల పైచిలుకు స్వదేశసంస్థానాలంటూ ఉన్నవి. అసలు ప్రపంచంలో ఉన్న స్వతంత్ర రాజ్యాల సంఖ్యకంటే వీటిసంఖ్య ఎక్కువ. లోగడ మనదేశాన్ని పాలించుతూ ఉన్న పరదేశీయులు వీటిని "ఊరగాయ" లాగా ఉంచుతూవచ్చారు. ఇప్పుడు సార్వభౌమత్వంపోయింది. పర ప్రభుత్వం అంతరించింది. భారతదేశం సర్వ స్వతంత్ర దేశం అయింది. కాబట్టి మనం ఇప్పటికంటా స్వేచ్ఛావాయువును ఆస్వాదింప లేకున్నాము పరాయిప్రభుత్వం పోయిందని తెలిసినా చాలామందికి మనకు స్వరాజ్యం వచ్చిందన్న సంగతే తెలీదు. స్వరాజ్యాన్ని పొందామంది ఇంకా చవిచూడలేదు. ఇందువల్ల మనకేమైనా ప్రయోజనం వచ్చింది లేనిదీకూడా వారికి తెలియదు. పరపరిపాలనకూ సంపూర్ణ స్వపరిపాలనకూ గల తేడాను ప్రజలు గుర్తించేటట్లు చెయాలి." అంటూ భారత అధినివేశ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక గొప్ప బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

సర్దార్ పటేల్ తమ ఉపన్యాసంలో అనేక విషయాలను ప్రస్తావించారు. కాశ్మీరు విషయంలో భారత ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు. హైదరాబాద్ సంస్థానం యథాతథపు ఒడంబడిక కాల పరిమితి పూర్తిఅయ్యేలోపునే అధినివేశ ప్రభుత్వానికి అధికారం దఖలుపరచి భారత సమాఖ్యలో చేరిపోగలదన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారు విధ్వంసక, వినాశకర కార్యములపైగాక దేశపారిశ్రామిక స్థంపదను సంరక్షించుటకు తమ శక్తిని వినియోగించాలని హెచ్చరించారు. భూస్వాములు తమ భూమిలో యథార్థంగా మడిదున్నే వారికి భాగస్వామ్యం ఇవ్వాలని సలహా ఇచ్చారు. భారతీయ ప్రజలు గాంధిమహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరించాలని సర్దార్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

దేశవ్యవహారాలను చక్కబెట్టేందుకు వ్యవధి చాలదని, విభజనవల్ల దేశంలో శాంతి ఏర్పడుతుందని ఆశించి తాము విభజనకు సమ్మతించితిమనిచెప్పి విభజనానంతరం విజృంభించిన సంక్షోభం లేకుంటే దేశస్థితి ఇప్పటికంటే ఎంతో మెరుగా ఉండేదన్నారు.

జయపూర్ సంస్థానాధీశ్వరుని కృషిని శ్లాఘిందుకూ ప్రజలు ఏంకోరితే వారి న్యాయమైన కోరికలను మహారాజా మన్నించుకూ వచ్చినారని చెప్పారు.

"ఈనాడు ప్రతిసంస్థానంలోనూ ప్రజలుబాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నారు. ప్రభువు లీలిషయాన్ని గ్రహించారు. కాలాన్ని బట్టి నడుచుకోవడం అవసరమని తెలుసుకున్నారు. అయితే మనంకూడా మనగర్హం, విధి బాధ్యత ఏమిటో తెలుసుకోవాలి. సంస్థానాధీశ్వరులనుండి పరిపాలనాబాధ్యతను తీసి

(2-వ పేజీ చూడుడు)

అనతికాలంలోనే మంచూరియాభవిష్యత్ తేల్చే మహాయుద్ధం

ముక్డెనుపైకి కమ్యూనిస్టుల పురోగమనం

షాంగ్‌హై, డిసెంబర్ 18 : యావత్తు మంచూరియా భవితవ్యాన్ని నిర్ణయించగల మహాయుద్ధం త్వరలోనే ప్రజ్వలించవచ్చునని, ఈ యుద్ధంలో, మంచూరియాలోని ప్రభుత్వబలగాలు, కమ్యూనిస్టు సైన్యాలు అన్నీ పాల్గొనవలసి రావచ్చునని, ప్రభుత్వప్రధాన సైనికకార్యాలయాధికారులు అనుకొంటున్నట్లు యి వ్యాఖ్యాన పత్రికలు వ్రాశాయి.

ముక్డెన్‌నగరంపై కమ్యూనిస్టుసైన్యాలు బహుముఖాలుగా దండయాత్ర ప్రారంభించాయి. ముఖ్యంగా మంగోలియన్ చైనీస్ అశ్వికదళాలు సాగివస్తున్న వాయవ్యదిశగా నగరానికి తీవ్రప్రమాదం ఏర్పడింది. ముక్డెన్‌కు వాయవ్యదిశగా 50 మైళ్ల దూరంగా ఛాంగ్‌సుమీపంలో, జరిగిన మహాభయంకరయుద్ధంనుండి బయటపడి యీ దళాలులియోనదిని దాటి పిఛ్యాన్ కోటపై దాడిప్రారంభించాయి. ఈకోట ముక్డెన్‌కు 20 మైళ్లదూరంలోఉన్నది. ముందు జరుగబోయేయుద్ధం ఛాహూ, టీప్లింగ్, సినిమిన్ రంగంలో జరుగుతుంది. ఇప్పుడు ముక్డెన్‌పైకి 8 లక్షల కమ్యూనిస్టుసేన సాగిపోతున్నదని, యీనగరం వెలుపలి రక్షణలను వెంటనే ఛేదించి నగరానికి సంబంధించి కీలకస్థానాలను ఆక్రమించుకోవడమే ఈ దాడి లక్ష్యమని తెలుస్తున్నది.

ముక్డెన్‌కు దక్షిణంగా 10 మైళ్లదూరంలో ఉన్న రైల్వేపట్టణం లియెంగ్‌పైన కమ్యూనిస్టులు దాడి చేస్తున్నారు.

పారిశ్రామికరంగంలో మూడేళ్లపాటు అవహారం

అఖిలభారత పారిశ్రామిక మహాసభా తీర్మానానికి సర్వపక్షామోదం

వివాదాలపరిష్కారానికి ప్రత్యేకసంస్థల స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : మూడుసంవత్సరములవరకు దేశములో పారిశ్రామికశాంతిని సంరక్షించుటకు యజమానులు పారిశ్రామిక కేంద్రములను కార్మికసమ్మె కారణంగా మూసివేయకుండుటకు కార్మికులు సమ్మెలుచేయకుండుటకు ఉత్పత్తిని తగ్గింపకుంటడుకు అంగీకరింపవలసిందని కోరుతూ అఖిలభారత పారిశ్రామిక మహాసభ నేడొక తీర్మానంచేసింది. తీర్మానాన్ని అక్షరాలా అమలుజరుపుతామని మిల్లుయజమానులు, కార్మికప్రతినిధులు, ప్రభుత్వసభ్యులు హామీఇచ్చారు.

పారిశ్రామిక తగాదాలను న్యాయబద్ధము, శాంతియుతము అయిన మార్గాలద్వారా పరిష్కరించుకొనుటకు చట్టానుసారము ఏర్పడిన పరిష్కార సంఘములు, తదితర సాధనములను పూర్తిగ వినియోగించుకొనవలసినదని యజమానులను, పనివారినీ కూడా ఈ తీర్మానము కోరుచున్నది. కార్మిక పరిస్థితులను, పనివారికి న్యాయమైన వేతనములను నిర్ణయించుటనుగురించి విచారణ జరుపుటకు, పెట్టుబడిదారులకు వారి పెట్టుబడిపై సరియైన రాబడి వచ్చునట్లు చూచుటకు తీసుకొనవలసిన చర్యలను పరిశీలించుటకు అవసరమైన ఒక సంఘమును ఏర్పాటుచేయవలెనని తీర్మానము సూచించినది. పారిశ్రామిక వస్తూత్పత్తికి సంబంధించిన అన్నివ్యవహారాల్లోనూ కార్మికులకు ప్రమేయం ఉంచేటట్లు చేయాలని, కృషిక సంఘములను స్థాపించాలనికూడా ఈ తీర్మానము సిఫార్సు చేసినది. పనివారి జీవిత పరిమాణాభివృద్ధికి ప్రాతిపదిక చర్యగా వెంటనే కార్మిక నివాసముల సమస్యాపరిష్కారానికి చర్యతీసుకొనవలెనని ఈ తీర్మానము హెచ్చరించినది.

ఈ అపరాహ్నం పారిశ్రామిక మహాసభ సమావేశము అనుకున్నదానికంటే రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. వస్తూత్పత్తిని అధికంచేయుటకు తీసుకొనవలసిన చర్యల విచారించి సమావేశ పరిశీలనార్థం ఒక తీర్మానాన్ని తయారుచేయడానికి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతను ఏర్పడిన ఉపసంఘం ఒక నిర్ణయానికి ఏకగ్రీవంగా వచ్చినట్లు అధ్యక్షతత వహించిన పారిశ్రామికమంత్రి డాక్టర్ శ్యాంప్రసాదముఖర్జీ మహాసభలో ప్రకటింపగా సభికులందరూ హర్షధ్వానాలు చేశారు.

తీర్మానం పూర్తిపాఠం

దేశఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక వస్తూత్పత్తి అధికము కావడము అత్యావశ్యకమని మరియు శాంతి సామరస్యాలను కాపాడడం అవసరమని సూచిస్తూ, సర్ విలియం కెర్ (కాబూల్ మాజీ బ్రిటిషు ప్రధాని) రాయల్ ఎంపైర్ సొసైటీ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని ఉదహరిస్తూ వీరిలా అన్నారు.

"ఈ ప్రచారం రష్యా యెడ భీతిని కల్పించడానికి ఉద్దేశింపబడింది. ఆఫ్ఘనిస్థాన్‌ను కాజేయడానికి రష్యా సంకల్పిస్తున్నదనడం సత్యవిరుద్ధం. బ్రిటిష్ సామ్రాజ్య ప్రయోజనాన్నుద్దేశించిన ప్రచారకులు సరిహద్దురాష్ట్రాన్ని, ఆఫ్ఘనులను కొండజాతి ప్రజలు నివసించే ప్రాంతాలను శీలచేసి, తుర్కు, ఇండియా, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్‌లను రష్యాకు శత్రుకూటంగా నిర్మించాలని గూడా ఈ ప్రచారం ఉద్దేశ్యం. ఆసియా ప్రజలకు, అటు రష్యన్లు, యిటు బ్రిటిషర్లు విదేశీయులే. ప్రజలను వారి కర్మానికి వారినే వదలి, ఆసియాఖండ దేశాలనుంచి బ్రిటిషర్లు యేనాడో వైదొలగి ఉండవలసింది.

స్వతంత్ర పాకిస్థాన్‌ను యేర్పాటు చేయడం సముచితమని అంటూ, వీరు నల్వురు ఈ విధంగా అన్నారు: "ఇలా స్వతంత్ర పాకిస్థాన్‌ను యేర్పాటు చేయడానికి బదులుగా యీ ప్రాంతాలను పాకిస్థాన్‌తో ముడిపెట్టడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈ ఆఫ్ఘనులంతా ఇస్లాం మతానికి చెందినవారని, అందుచేత ఇస్లాం రాజ్యమైన పాకిస్థాన్‌తోటే ఉండాలని వాదిస్తున్నారు. కాని టర్కీ, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్ మొదలైనదేశాలన్నీ ముస్లిందేశాలే అయినప్పటికి అవన్నీ ప్రత్యేక దేశాలనడాన్ని బట్టిచూస్తే, జాతి నిర్మాణంలో ప్రధానమైన అంగం, తెగ, గాని మతం గాదు."

కోస్తా జిల్లాల్లోనూ 1948 జనవరి 4 తేదీన కంట్రోల్సు రద్దు

చెన్నపురి, డిసెంబరు 19 జనవరి 4 వ తేదీనుండీ కోస్తా జిల్లాల్లోనూ ఆహారదాన్యాల కంట్రోల్సును రద్దుచేస్తామని ఆహారశాఖా మంత్రి డాక్టర్ రాజన్‌గారు మదరాసు కౌన్సిల్‌లో ప్రకటించారు, రాయలసీమలో మే నెల 28 తేదీనుండీ రద్దవుతవి

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

కామన్సులో ప్రశ్నకు నోయెల్ బేకర్ సమాధానం

లండను, డిసెంబరు 18 ద ఆఫ్రికా భారతీయులస్థితి విషయమున మధ్యవర్తిగా వ్యవహరింపవలసినదని ఇండియా పాకిస్థానులుగాని, ద. ఆఫ్రికాగాని బ్రిటిష్ ప్రభుత్వమువారిని కోరినాయని లేబరుపార్టీ సభ్యుడు రాజనాల్డు కోరెన్‌గారు పార్లమెంటుసభలో ప్రశ్నచేయగా 'లేదు' అని కామన్‌వెల్తు సంబంధములశాఖ కార్యదర్శి నోయెల్ బేకరు సమాధానము చెప్పెను.

ఇప్పుడుగూడ ద. ఆఫ్రికాలో జరుగుతున్న విషయములు విషమముగా! నుండుటచేభారత ప్రభుత్వమునకు ద. ఆఫ్రికా ప్రభుత్వమునకు యేర్పడిన విశేషములను తొలగించి ఉభయులకు రాజీచేయ బ్రిటిష్‌ప్రభుత్వము ఉపక్రమించునాయని సాధ్యమగా రు తరువాత అడుగగా ప్రశ్న పత్రమునందలి ప్రశ్నకంటె యిది భిన్నమైనదని, జాగ్రత్తగా విచారించియిచ్చిన సమాధానమునకు తానేమి కలుపకుండుటయే ఉత్తమమని నోయెల్ బేకరు చెప్పెను (నవ్వు)

పూంచ్‌రంగంలో శత్రుమూకల విఫలదాడులు

భారతప్రభుత్వ విమానాల విశృంఖలవిహారం

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : "ఊరీప్రాంతంలో మనసైన్యాలు శత్రువుల నెదుర్కొని నష్టాలు కలగచేసినవి. పూంచ్‌రంగంలో శత్రువులు సాగించిన అనేక దాడులు తిరగకొట్టబడినవి. ఝాంగార్, నౌషెరాలలో మనసైనికులే దాడిని ప్రారంభించి శత్రువులను ఎదుర్కొంటున్నారు. పూంచ్‌లో మన సైన్యాలు విమానాలు దిగే నిమిత్తం ఒకప్రదేశాన్నితయారు చేయటంవల్ల మన విమానాలు నిరాఘాటంగా దిగుతున్నవి." అని ఇండియా రక్షణమంత్రి కార్యాలయం ఈ వేళరాత్రి ప్రకటించింది.

ఊరీరంగంలో మనసైన్యాలను కదిలించలేక శత్రువులు పూంచ్‌రంగంమీద తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. విపరీతంగా అదనపు బలాలను తెచ్చుకుని 16-వ తేదీన కొండఫిరంగులతోనూ, మోర్టార్లతోనూ, మధ్యాహ్నం మొదలుకుని ఘర్షణమొదలైన వరకూ దాడిచేస్తూనే వున్నారు. కాని మనసైన్యాలువారికి తీవ్రనష్టం కలగచేసి వెనక్కి తరిమివేసినవి. మన సైనికుల్లో 5 గురు మాత్రం గాయపడ్డారు. డోమెల్-ఊరీరోడ్డుమీదుగా శత్రువులకు సహాయం తెస్తున్న లారీలమీద మన ఫిరంగిదళం కాల్పి నాశనం చేసింది. ఊరీ-పూంచ్ మీదుగా వస్తున్న శత్రుసైనికులను మనవిమానాలు కాల్పివేసినవి.

కోట్లీ-మీర్‌పూర్ రంగంలో ఉన్న తారోపికోటలో శత్రువులు విశేషంగా గుమికూడుకున్నారు. కోట్లీ మనచేతుల్లోనే వున్నది. ఝాంగార్ నౌషేరాంగంలో మన సప్లయి మార్గాలను ఛేదించాలని ప్రయత్నించిన 100 మంది శత్రుసైనికులు చెదరకొట్టబడ్డారు.

కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షుడు షేక్ అబ్దుల్లా 21-వ తేదీన ఢిల్లీకివచ్చి పండితనెహ్రూనూ, సర్దార్ పటేల్‌నూ కలుసుకొంటాడు.

స్టాలిన్ అమెరికా వస్తే

సంప్రతించడానికి ట్రూమన్ సుముఖుడేనట

వాషింగ్టన్, డిసెం 18: లండన్‌లో జరిగిన అగ్రరాజ్య విదేశమంత్రుల సమావేశం విఫలమైంది కాబట్టి, మార్షల్ స్టాలిన్ నుకలుసుకొని సంప్రతించడానికి సుముఖుడనేనని ప్రసిడెంట్ ట్రూమన్ ప్రకటిస్తున్నాడు. ఐతే, ఈసమావేశం వాషింగ్టన్‌లో మాత్రమే జరగాలనికూడా ట్రూమన్ కోరుతున్నాడు.

లండన్ సమావేశం విఫలమైనందుకు నేను మాత్రం నిరుత్సాహం చెందడంలేదు. ప్రపంచానికి కావలసిన శాంతి లభ్యమవుతుందనే ఆశిస్తున్నాను అని కూడా ట్రూమన్ అభిప్రాయపడుతున్నారు.

సింధులో మత సంక్షోభం

హైదరాబాదులో 27 మంది మరణించారని అధికార ప్రకటన

కరాచీ, డిసెంబరు 18: సింధురాష్ట్రంలోని హైదరాబాదులో మతకలహం ప్రజ్వలించి నందువల్ల 27 మంది మరణించారనీ, అనేకమంది గాయపడ్డారనీ, సింధు ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది. అశాంతి ఏర్పడినందున హైదరాబాదు నుంచి బొంబాయి మొదలైన ప్రాంతాలకు వెళ్ళే రైళ్లను నిలిపివేయడమైనదని ఇదే ప్రకటన స్పష్టపరుస్తున్నది.

'ఆసియా ఖండ వ్యవహారాలలో బ్రిటిష్ వారు జోక్యం పెట్టుకో కూడదు'

అసత్యప్రచారాన్ని ఖండిస్తూ ఆఫ్ఘన్ నాయకులప్రకటన

బొంబాయి, డిసెంబరు 18 : ఆసియాఖండ దేశాలనుంచి బ్రిటిషర్లు వెంటనే వైదొలగాలని, కోరుతూ నల్గురు ఆఫ్ఘను నాయకులు, (సర్దార్ హాఫీజుల్లాఖాన్, సర్దార్ ఇనయతుల్లాఖాన్, సర్దార్ హబిబుల్లాఖాన్, సయ్యద్ మహమ్మద్ యాకూబ్ ఖాన్‌లు) సంయుక్తంగా ఒకపత్రికాప్రకటనచేశారు.

ఇండియా పాకిస్థానులపై రష్యా కన్నువేసి ఉంచిందని, యీ ఉభయదేశాల నిగులతో కూడుకున్న ప్రభుత్వం అయి అయిఉండాలి గాని వేరేగా ఆక్రమించుకొని ఉన్న పరరాజ్యాలనుండి ఎటు తప్పితే అటు తిరిగి కీలుబొమ్మగా ఉండకూడదు. మిగతావిషయాలేవీ ఆలోచించకుండా తక్షణ కేంద్రప్రభుత్వ స్థాపనకుపూర్వం విదేశాంగమంత్రులు ముక్కుసూటిగా బేషరతుగా అంగీకరించాలని రష్యా ప్రాతినిధ్యం సమావేశం ప్రారంభమైంది లగాయతూ, పట్టుపడుతూ వచ్చింది. సోమవారంనాడు సమావేశం గన్నుం అవడానికి ఇదే ప్రధాన హేతువు అయింది. మార్షల్ పథకంలో తాను పాల్గొనకపోగా, ఈ పథకాన్ని బహిష్కరించవలసిందని తన పొరుగున ఉన్న రాజ్యాలమీదకూడా రష్యా విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చింది. స్వతంత్రరాజ్యాల వ్యవహారాలలో రష్యా ఇలా జోక్యం కల్పించుకొని వారిస్వేచ్ఛాధ్యానం కలిగించడం చాలా శోచనీయమైన విషయం. మున్ముందు ఏమి జరగనున్నదో; భవిష్యత్తు ఏరూపుతాల్చబోతున్నదో అన్న

(2-వ పేజీ చూడుడు)

యూరప్‌లో రష్యా విధానంపట్ల తీవ్ర నిరసన

అగ్రరాజ్య విదేశమంత్రుల సమావేశవైఫల్యం: కామన్సుసభలో బెవిన్ ప్రకటన

లండను, డిసెంబరు 18: "విదేశాంగమంత్రుల సమావేశవైఫల్య పర్యవసానంగా, మనం ఇక భవిష్యత్తుకు సంబంధించిన బ్రహ్మాండమైన నిర్ణయాలనేకం కాలహరణంలేకుండా వెన్వెంటనే చేసుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ప్రస్తుత సందిగ్ధ, అనిశ్చిత పరిస్థితిని సాధ్యమైనంత త్వరలో తుదముట్టించాలి," అని బ్రిటిషు విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ కామన్సుసభలో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించాడు.

"ప్రపంచాన్ని రెండు శత్రుపక్షాలుగా విభాగించాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నదనడం వట్టి అర్థరహితమైన మిథ్యాపవాదం, ఏవో కొన్ని దేశాలను మాత్రం దగ్గరకు తేరదీసి మిగతావాటిని దూరంగాంచాలన్న ఉద్దేశ్యం బ్రిటన్‌కు లేదు.

జన్మభూమి పరిపాలనావ్యవస్థను సంపూర్ణంగా పొందాలంగా కేంద్రీకరించడం బ్రిటనకు సమ్మతంకాదు; ఎందుచేతనంటే, కేంద్రీకరణ ఒక పరిమితి దాటి జరిగితే, ప్రభుత్వం అనతికాలంలోనే విశృంఖలమైన నియంతృత్వంగా పరిణమించే ప్రమాదం ఉన్నది.

అదీగాక ప్రభుత్వం అన్నది ప్రజాప్రతి

(2-వ పేజీ చూడుడు)

భారత లక్ష్మి బ్యాంక్ లిమిటెడ్.,
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు 1.
బ్రాంచీలు: బెజవాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గూడూరు, గవర్నరుపేట, (బెజవాడ) కావలి, మచిలీపట్నం, మద్రాసు, నరసాపూరు, నూజివీడు, రామారావుపేట, (కాకినాడ) రాజోలు.
చేర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు:
బొబ్బిలి రాజా.
మూడు మొదలు తొమ్మిది నెలలవరకు అన్ని బ్రాంచీలలోను సీజ్ డిపాజిట్లు తీసికొనబడును. వడ్డీ 2¾% మొదలు 3¼% వరకు యివ్వబడును. వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.
భోగరాజు వెంకటరత్నం,
మేనేజింగ్ డైరెక్టరు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ మార్గశిర శు॥ సప్తమి 1947 సం॥ డిసెం॥ 20 శనివారం
శు॥ సప్తమి ప 10 26 పూర్వా రా 8-13 క.
శు॥ అష్టమి డిసెం॥ 21 ఆదివారం
శు॥ అష్టమి ప 11-58 ఉత్తరా రా 9-59 వర్జ్యం ఉ 6 32 ల 8-13 క.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ మార్గశిర శు॥ సప్తమి
శనివారము

విదేశమంత్రుల సభ వైఫల్యము

అగ్రరాజ్య విదేశమంత్రుల సభ మూడవ పర్యాయముకూడ భగ్నమైనది ఇంతటితో, వీరిక ఒప్పందమునకు రాలేరని అనుకొనవచ్చును. ఇప్పటివరకు అంతర్గతముగానున్న యూరపు విభజన ప్రత్యక్షముగా జరుపుటకు అగ్రరాజ్యములు ఉపక్రమింపగలరు. ఆ కార్యక్రమము, యూరపు శాంతికేగాని ప్రపంచశాంతికేగాని, ఉపకరింపజాలదు. ఇంత అంతర్థముండుటవల్లనే, బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ గారు, "ఈ సమావేశము భగ్నమైనందువల్ల అనేకులు తీవ్రాలోచనకు దిగవలసియున్నది" అనెను.

ఆస్ట్రియాతో చేసికొనవలసిన సంధిపత్రమును జర్మను భవిష్యత్ రాజ్యాంగ నిర్మాణము, అగ్రరాజ్యముల ఆక్రమణ, వారవలంబించవలసిన ఆర్థికవిధానము, శాంతి సమావేశ కార్యవిధానము చర్చించి విదేశమంత్రుల సభ ఒప్పందమునకు రావలసియున్నది. ఈ అంశములలో మొదట చేసిని గురించి చర్చించవలెనను దానిపైననే ఏకాభిప్రాయము కుదురలేదు చివరికి ఫ్రాన్సు సూచన మీదట ఆస్ట్రియా, వ్యవహారమును ప్రథమమున చర్చించుటకు పూనుకొనిరి. ఆస్ట్రియాలో జర్మనీ ఆస్తులుండిన కారణముగ ప్రథమమున జర్మనీ ఆస్ట్రియాల యుద్ధ పరిహార సమస్యను తేల్చవలసి వచ్చినది. దాని విషయమున ఒప్పందము కుదురక సమావేశము భగ్నమైనది. ఆస్ట్రియాతో వ్యవహారము చేరని, ఆస్ట్రియాతో నొప్పందము చేసికొని, అక్కడనున్న యంత్రములనేకము రష్యా తీసుకొని పోయినది. జర్మనీ పరిహారములను ప్రత్యేకముగ తేల్చవలసినదని పట్టుపట్టినది. ఆస్ట్రియానుండి రాబట్టుకొనిన పరిహారము ఆదేశ శక్తికి మించినదేకాక, అసలు రష్యాకు న్యాయముగా ముట్టవలసినదానికన్న ఎక్కువని, అందువల్ల దాని ఒడంబడిక విషయమై ఒప్పందము కుదరలేదు. ఆస్ట్రియానుండి తాను తీసుకువెళ్ళిన పరికర వివరములనుకూడ తెలుప రష్యా ఇష్టపడలేదు రష్యా కోరికను అంగీకరించిన ఆస్ట్రియా ఆర్థికముగ పూర్తిగ శిథిలమైనట్లనే చెప్పవచ్చును.

అదేవిధముగ జర్మనీ పరిహారముల విషయమునకూడ ఒప్పందము కుదురలేదు. తనకు కోలెందుకు పడిన బిల్ల మిలియను డాలర్లు 1938 సంవత్సర లేటున రావలెనని రష్యాకోరెను. అనగా నేటి ధరప్రకారము 15 వేల మిలియను డాలర్లకు రాగలదు ఇది ప్రస్తుతి ఉత్పత్తినుండే జమకట్టవలెనని కోరినది. ఈ షరతులను అంగీకరించిన జర్మనీ ఆర్థికముగా ఏండ్ల తరబడి చితికిపోక తప్పదు. ఆదేశ ఆర్థిక ఉత్పత్తిమీద రష్యాకు అధిపత్యము ప్రాప్తించగలదు. అమెరికా బ్రిటనులు దీని కంగీకరించకముందు జర్మనీ ఆర్థికముగ కోటు కొనిన మీదట పరిహారములను తీసికొనవచ్చునని సూచించిరి.

పేరుకు పరిహారముల సమస్య మీద ఒప్పందము కుదురలేదని అనవచ్చును. గాని అసలుఅంతర్యము, యూరపులో ఆధిపత్యసంపాదనను గురించిన ఎత్తులు తప్ప వేరు కాదు. జర్మనీమీద ఎవరికి ఆధిపత్యముండవలెననుటకు ఇవన్నియూ వ్యూహములు. మార్షలు పథకముద్వారా అమెరికా యూరపులో ప్రాబల్యము సంపాదింపనున్నదనీ దీనిని నిరోధించవలెనని రష్యా ఎత్తుగడ. జర్మనీ ఆర్థిక రాజకీయ ఐక్యత చెడకూడదని అందరూ అంగీకరించి నప్పటికీ దాని విషయమున వారు వారు సూచించిన విధానములనుబట్టి అంతర్యములు బోధపడగలవు మిత్రమండలి రాజ్యముల ఆధిపత్యము ఇపుడు విరమించుటకు బ్రిటను, అమెరికా, ఫ్రాన్సులు అంగీకరించుట లేదు. వారి సైన్యములు అధికారములు ఉపసంహరింపబడవలెనని, బలీయమైన కేంద్రప్రభుత్వమేర్పడవలెనని రష్యా కోరుచున్నది. అలా అయిన శాంతి ఒడంబడిక షరతులను అమలుజరుపుటకు జర్మనీ రాజ్యాంగములో నిబంధనలుగా చేర్చవలెనని అమెరికా కోరెను. కాని రష్యా అంగీకరింపలేదు. అందువల్ల, ప్రభుత్వనిర్మాణ విషయమున కూడ ఒప్పందము కుదరలేదు.

కాబట్టి, ఈ అభిప్రాయభేదములను తరచిచూచిన, జర్మనీని నలుగురూ కలిసి పాలించుటకు మిత్రమండలికోరుచున్నది. రష్యా అందుకు అంగీకరించలేదు. అందువల్ల జర్మనీ సమస్యయథాస్థితిలో ఉండిపోయినది. ఆస్ట్రియానుండి తీసికొనిపోయిన ఆస్తులనువదలుకొన రష్యా ఇష్టపడనందున దాని సమస్యకూడ తెగక అలాగే నిలిచిపోయినది.

మంత్రుల సమావేశములను సూచిన ఎవరును తమ సైఖరులను మార్చుకొను లక్షణములు కనుపడుటలేదు. రష్యా కలిసిరాజాలకపోయినప్పటికీ అమెరికా, ఫ్రాన్సు, బ్రిటనులు జర్మనీ విషయమున ఒక ఒడంబడికకు రావలెనని సూచించెను. అంతేకాక, జర్మనీ ఆస్ట్రియాలకు శాంతి ఒడంబడికలు వ్రాయవలసినదని అమెరికా పూర్వ రాష్ట్రాధ్యక్షుడు జేమ్స్ బర్నీసుగారు సూచించిరి. దీనికి అమెరికా సిద్ధపడినప్పటికీ, బ్రిటను అంగీకరించునా అన్నది సంశయము "ఇదివరదాకా అనుసరించిన పద్ధతులనే ఇక అవలంబించలేము లేదు," అని బెవిన్ గారనినప్పటికీ, రష్యాను పూర్తిగ వదలివేయుటకు సిద్ధపడదు. "ఇంతటితో అంతా అయిపోయినదని మేము భావించుటలేదు. మాకున్న సంబంధము లన్నిటినీ సాగించుటకే ప్రయత్నించి, జర్మనీ యూరపు ఐక్యతను నిలుపుటకే కృషిచేసెదము" అని బెవిన్ గారనిరి. రష్యాను కనుక వదలి పోయినట్లయితే

రాష్ట్రమంతటా సర్వ కార్మికుల సమ్మె

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సూచన

చెన్నపురి, డిసెంబర్ 19: చెన్న రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్రమంతటా కార్మికులందరూ ఒకరోజు సమ్మె జరిపి నాన్‌గజిటెడ్ ప్రభుత్వోద్యోగులపట్ల సానుభూతి చూపవలెనని సూచించి.

మద్రాసు మోటారు డ్రైవర్ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సీతారామాయుడుగారు డిసెంబరు 25 వ తేదీని చెన్నపట్నంలోనూ రాష్ట్ర మంతటా మోటారు కార్మికులందరూ సమ్మెచేయవలెనని విజ్ఞప్తిచేసినారు.

భారతమంత్రి గాడ్గిల్ నిరసన

నిన్న సాయంకాలం ఢిల్లీ నుంచివచ్చిన భారతప్రభుత్వపు పబ్లిక్‌వర్క్స్ శాఖా మంత్రి యన్. వి. గాడ్గిల్‌గారు ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయుట తుమించరానిదని చెప్పిరి. ప్రభుత్వాలు లాభాల కోసం పనిచెయ్యవు. నూతన రాజ్యాంగంలో కూడా ప్రభుత్వంతో వాదపడవలసిన జేడీ ఉద్యోగులకు లేదు. అందువల్ల వారికోర్కెలు న్యాయమైనవని నిరూపించడమే కాక దేశంలో ఇతరులకంటె తాము దుస్థితిలో ఉన్నట్లు వారు బుజువుచేయాలి.

ఎన్. జి ఓ. ల పట్ల సానుభూతి సమ్మె

చెన్నపట్నం, డిశంబరు 19: చెన్న రాష్ట్ర కార్మిక సంఘ కాంగ్రెసు తీర్మానానుసారముగా చెన్నపట్నంలోని కార్మిక సంఘములు కొన్ని సమ్మెను ప్రారంభించినవి. సమ్మెదార్లు మౌంట్‌రోడ్డు మున్నగు ప్రాంతములచేరి పనిలో చేరువారిని ఆటంకపరచుచున్నందున మౌంట్‌రోడ్ అంతటా పోలీసుబందోబస్తు దిట్టముగా జరిగెను. రిజర్వులారీలు రోడ్‌వెంట తిరుగుచున్నవి.

సమ్మెదార్లు రోడ్‌వెంట పోవుబస్సులపైన, ట్రాములపైన రాళ్లురువ్వ మొదలిడిరి. కొన్ని బస్సుల అద్దములు పగిలిపోయెను. అందువల్ల గవర్నమెంటు బస్సులు గూడా వెయ్యిదీపములుదాటి రాకుండా అటునుండి అటు తిరిగిపోయెను. ప్రయాణీకులు పాదచారులై ఆఫీసులకు, వారి వారి పనులకు పోయిరి. ట్రాముల వారు కొందరు గూడా పనిలోచేరినందున యిన్‌స్పెక్టర్లు బండ్లు నడుపుచున్నారు.

కార్మికులు 144 వ సెక్షను అమలునందున్నందున ఊరేగింపుగాగాక, గుంపులుగుంపులుగా తిరుగుచున్నారు.

హైకోర్టులో సమ్మెచేయుచున్న ఎన్ జి. ఓ లు దాదాపు నిన్నసాయంత్రానికి చాలామంది పనిలో చేరిరి.

రాష్ట్రంలో ఎన్.జి.ఓల సమ్మె పరిస్థితి

పలుతావులందు 144 వ సెక్షన్ అమలు

రాష్ట్రంలో చాలాచోట్ల నాన్‌గజిటెడ్ ఉద్యోగులు యింకా తమసమ్మెను కొనసాగించుచున్నారు. ప్రభుత్వప్రకటన ఫలితంగా కొన్నిచోట్ల ఎన్. జి. ఓలు ఆఫీసులకు వెళ్ళిరి. రాష్ట్రంలో పలుతావులందు 144 వ సెక్షన్ అమలు జరుపబడెను.

బళ్ళారిలో 144 వ సెక్షన్

బళ్ళారి, డిసెంబర్ 18: ఎన్. జి. ఓలు సభలూ, ఊరేగింపులూ జరుపరాదని 144 వ సెక్షన్ ప్రకారం నిషేధించడమైంది. ఈ నిషేధం 17 వ తేదీనుంచీ ఒక నెల అమలులో వుంటుంది. కలెక్టరు అనంతరామన్‌గారు సమ్మె చేస్తున్న ప్రతిసమాన్తాకూ విడివిడిగా, ఎందుకు గైరు హాజరు అవుతున్నారో రెండు రోజులలో సంజాయిషీ యివ్వవలసిందనీ, పోలీసుల ద్వారా తాఖీదులు పంపారు. సిరిగుప్పలో నిరశనవ్రతం చేస్తున్న వంకోబారావుగారు వ్రతం విరమించారు. సమ్మెపరిస్థితిలో మార్పేమీలేదు.

రాజమండ్రి

ఇక్కడి 382 మంది ఎన్.జి. ఓ.లకి 360 మంది సమ్మెచేస్తున్నారు. ఈ నాన్యాయినులు 23 మందిలో 18 మంది సమ్మెచేస్తున్నారు. ప్రభుత్వప్రెయిసింగు, ఆర్ట్సు కళాశాలల వారు సమ్మెలో చేరలేదు. రెండింటికి 15 మంది సెలవులిచ్చారు. 17-వ తేదీన ఎన్. జి. ఓ. లు సభ జరుపుతూండగా 144-వ సెక్షన్ అమలుజరిపారు. ఎన్. జి. ఓ. లు సభ చాలించారు. ఈ ఉత్తరపు ధవళేశ్వరం పంచాయతీ, రాజమండ్రీ మునిసిపాలిటీ హద్దులలో ఒక నెలరోజులు అమలులో వుంటుంది. చాలామంది ఎన్. జి. ఓ. లకు బర్తరఫ్ తాఖీదులు అందాయి.

గుంటూరు

గుంటూరు, డిసెంబర్ 18: ఈపట్టణ న్యాయవాదుల సంఘంవారు సమావేశమై ఎన్. జి. ఓ. ల న్యాయమైన కోర్కెలను నెరవేర్చి సమ్మెను విరమింపచేయు వలసిందని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించి రాష్ట్రప్రధానికి తెలియజేసిరి. సమ్మెలో పాల్గొనుచున్న వారి సంఖ్య అభివృద్ధి అగుచున్నది.

విజయనగరం

విజయనగరం, డిసెంబర్ 18: ఎన్. జి. ఓ. ల సమ్మెను బలపరుస్తూను, వారి కోర్కెలను నెరవేర్చవలసిందనీ ప్రభుత్వమును కోరుతూను మున్న ఇక్కడ జరిగిన యీపట్టణ సోషలిస్టు పార్టీ సమావేశములో తీర్మానించిరి.

సూర్లూరుపేట

సూళూరుపేట, డిసెంబరు 18: స్థానిక డెప్యూటీ తాసిల్దారు ప్రయత్నముల ఫలితంగా యీనెల 15 నుండి సమ్మెచేస్తున్న యీ పట్టణంలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులు యీరోజు ఆఫీసులకు వెళ్లిరి.

నెల్లూరు

నెల్లూరు, డిసెంబరు 18: ఈ పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో నుండుటచే పట్టణ ఎన్. జి. ఓలు మునిసిపల్ పరిహద్దుల బయట సమావేశమై యింకా సమ్మెను కొనసాగించుటకు తీర్మానించిరి. సమ్మె విరమణకుగాను జిల్లా మాజిస్ట్రేటు చేసిన ప్రయత్నములు విఫలమయ్యెను. జుడీషియల్ కోర్టులలోని కొందరు ఉద్యోగులు మాత్రం పనిలోకి వెళ్లుచున్నారు.

కర్నూలు

కర్నూలు, డిసెంబరు 18: ఆళ్లగడ్డ డెప్యూటీ తాసిల్దారు లాజరస్‌నీకోగారు సమ్మెలో పాల్గొనిన కారణంగా ప్రజా రక్షణకింద అరెస్టు చేయబడి లేలూరు సెంట్రల్ జైలుకు తీసుకొని వెళ్లబడిరని కర్నూలుజిల్లా కలెక్టరు బంగారాగారు మా విలేఖరితో చెప్పిరి. ఇంతవరకు సమ్మె చేస్తున్న ఆళ్లగడ్డ తాలూకా ఆఫీసు గుమాస్తాలు, హెడ్ అక్కౌంటెంట్ తిరిగి నిన్న పనిలోకి వెళ్లిరి. నిన్నటిమాదిరిగానే యీ పట్టణంలో సమ్మె విజయవంతంగా జరుగుచున్నది.

కందుకూరు

కందుకూరు, డిసెంబర్ 18: ఈ పట్టణంలోని ఎన్. జి. ఓల సమ్మె విజయవంతంగా జరుగుచున్నది. సప్లయిఆఫీసు గుమాస్తాలు, ఎక్సైజ్యూటివు సిబ్బంది సమ్మెలో చేరిరి. ఖజానా మూసివేయబడినది.

చికాకోల్

చికాకోల్, డిసెంబరు 18: ఈ పట్టణ డివిజన్ పరిహద్దులలో 15 రోజులపాటు ఊరేగింపులు, బహిరంగసభలు జరుపుటను నిషేధిస్తూ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటు జాకోబ్‌గారు 144 వ సెక్షనును అమలు పరచిరి. ఈ పట్టణ సబ్‌రిజిస్ట్రారుగారు యీరోజున పనిలోకి వెళ్లిరి.

నర్సాపురం

నర్సాపురం, డిశంబరు 18: ఈపట్టణంలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులందరు నిన్నసాయంకాలం పనిలోకి వెళ్లిరి.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, డిశంబరు 17: ఈ పట్టణంలో 4 గురు ఎన్. జి. ఓ. లు మాత్రం ఆఫీసుకు వెళ్లిరి. తణుకు ఎన్. జి. ఓలు కొద్దిమంది ఆఫీసులకు వెళ్లిరి. తాడేపల్లిగూడెంలో యీరోజునుండి యీ నెలాఖరువరకు 144 వ సెక్షన్ అమలు జరుపబడెను.

భీమవరం

భీమవరం, డిసెంబరు 17: ఈ పట్టణంలోని ఎన్. జి. ఓలు యీరోజునుండి సమ్మెప్రారంభించిరి. తాసిల్దారు, సెక్షను హెడ్డులు మినహాగా మిగిలిన ఎన్. జి. ఓలు సమ్మెలో పాల్గొనుచున్నారు. డెప్యూటీకలెక్టరు ఆఫీసు, ఎ. సి. టి. ఒ. ఆఫీసు, పాఠశాల ఇన్‌స్పెక్టరు ఆఫీసు, సబురిజిస్ట్రారు ఆఫీసులలో పని స్తంభించిపోయినది.

గుడివాడ

గుడివాడ, డిసెంబరు 16: ఈ పట్టణములోని ఎన్. జి. ఓల సమ్మె యింకాకొనసాగింపబడుచున్నది. ఆర్. డి. ఒ తాసిల్దారు, మాజిస్ట్రేటు, కొందరుమంది సెక్షను హెడ్డులు మినహాగా మిగిలిన ఎన్. జి. ఓ లందరు సమ్మెలో పాల్గొనుచున్నారు.

పెనుగొండ

పెనుగొండ, డిసెంబరు 17: ఈ పట్టణ ఎన్. జి. ఓ. లు చాలమంది యీ రోజున సమ్మెలో పాల్గొనిరి. సబార్డినేట్ సివిల్ ఆఫీసు, సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, స్కూల్ డెప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫీసు, స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు ఆఫీసు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. ఎన్. జి. ఓ. లసమ్మె సందర్భమున ఊరేగింపులు, బహిరంగసభలు జరుపుటను నిషేధించుచు సబ్ డివిజనల్ మాజిస్ట్రేటుగారు 15 రోజుల పాటు 144 సెక్షనును అమలుపరచిరి.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు, డిశం 16: ఈ పట్టణములోని ఎన్. జి. ఓ. లు యీరోజునుండి సమ్మెచేయుచున్నారు. తాసిల్దారు, ఫస్టు కాసు మేజస్ట్రేటు, సబ్ మేజస్ట్రేటు, డెప్యూటీ తాసిల్దార్, సిరస్తాదార్ యింకా కొద్దిమంది సెక్షను హెడ్డులు మినహాగా మిగిలిన అందరు సమ్మెలో పాల్గొనుచున్నారు.

గుత్తి

గుత్తి, డిసెం 18: ఈపట్టణము లోని ఎన్. జి. ఓ. లు యీనెల 15, 16 తేదీలందు సమ్మెచేసి 17 తే అందరును ఆఫీసులకువెళ్లిరి.

కడప

కడప, డిశం 18: ఈరోజున, రెవన్యూ శాఖలోని 250 ఉద్యోగులకు సస్పెంషన్ ఉత్తరువులు జారీ కాబడెను. 10 మంది మాజీ మిలటరీవారు కలెక్టర్ ఆఫీసులో చేర్చుకొనబడిరి. సెలవులో ఉన్న 20 మంది అప్పర్ డివిజన్ గుమాస్తాలు, యిద్దరు డెప్యూటీ తాసిల్దార్లు ఒక తాసిల్దారుగారు సెలవునుండి రప్పింపబడిరి.

అనంతపురం

అనంతపురం, డిసెంబర్ 18: ఎన్. జి. ఓల సమ్మె నందర్భమున యీ పట్టణంలో ఒకనెల రోజులపాటు 144 వ సెక్షన్ అమలు జరుపబడెను.

మార్కాపురం

మార్కాపురం, డిసెంబర్ 17: ఈనెల 15 వ ప్రారంభింపబడిన ఎన్. జి. ఓల సమ్మె యింకా కొనసాగింపబడుచున్నది. ఈ పట్టణంలోని ఎన్. జి. ఓ. లలో దాదాపు 75% మంది సమ్మెలో పాల్గొనుచున్నారు. జిల్లా మునిసిఫ్ జనాబ్ మహమ్మద్‌ఖాన్‌గారు తమకోర్టులో సమ్మెచేసిన ఉద్యోగులకు బర్తరఫ్ నోటీసులుఅందచేసిరి.

కాకినాడ

కాకినాడ, డిసెంబరు 17: ఈపట్టణములోని ఎన్. జి. ఓ.ల సమ్మెలో ఎటువంటి మార్పులేదు. సమ్మెసందర్భమున ఊరేగింపులు, బహిరంగసభలు జరుగుటను నిషేధించుచు తూర్పు గోదావరిజిల్లా కలక్టరుగారు 144 వ సెక్షనును యీ పట్టణములో అమలు పరచిరి.

మద్రాసు ఆంధ్ర డిస్ట్రిక్టు కమిటీ తగాదా

కెడమాన, డిసెంబరు 16: 1946 సం॥ నవంబరు 14 తేదీని మద్రాసు ఆంధ్ర డిస్ట్రిక్టు కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నికలు జరుపబడెను. ఈ ఎన్నికలు సక్రమమైనవికావని తగాదా చేయబడెను. ఈ తగాదాలో కే. రాఘవయ్యగారు రెండితరగలు పిటిషనర్లుగా ఉన్నారు. యం. కే. వి. రెడ్డిగారు తదితరులు రెస్పాండెంట్లుగా ఉన్నారు. ఈ తగాదాను విచారణ చేయుటకై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు న్యాయ విచారణ కర్తలను నియమించిరి. వారు నేడు యీ ఎన్నిక తగాదా విషయములో తమ తీర్పును చెప్పిరి. 14-9-46 తేదీని జరిగిన కార్యనిర్వాహకవర్గపు ఎన్నిక పనికి రానిదని త్రోసివేసిరి. 6-9-46 తేదీని జరిగిన ఎన్నికల ప్రకారము ఏర్పడిన సాధారణ సభ్యవర్గము వెంటనే కొత్త కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకోవలెనని నిర్ణయించిరి. కొత్త ఎన్నికలు జరిగేవరకు వ్యవహారములు చూచుచుండుటకై ఒక స్పెషలు ఆఫీసరును, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ నియమించవలెననిరి.

(స్వ. వి.)

మురుగు కాల్వలో కార్మికులకు అపాయం

చిత్తూరు, డిసెంబరు 17: నేడు ఉదయము 8-30 గంటలకు ఇచటి మ్యునిసిపలు మురుగుకాల్వలో నిలచిన నీళ్లను తొలగించుటకై ఇద్దరు మ్యునిసిపలుకార్మికులు మురుగుకాల్వలోనికి దిగిరి. అందులోనుండి కొన్నిసమయాయువులు దుర్గంధములు వారికి స్పృతి తప్పునట్లుగా చేయుటవల్ల ఒక కార్మికుడు ఆ మురుగుకాల్వలో పడిపోయెను. వానిని సైకిలీయుటకు గండవ కార్మికుడు ప్రయత్నించగా అతడుకూడా స్పృతితప్పి పడిపోయెను. అంతట శానిటరీ ఇనస్పెక్టరుగారు అచటికి వెళ్ళగా, ఆ విషవాయువులు వారుకూడా స్పృతితప్పి కాల్వలో పడిరి. మొదట పడిపోయిన యిద్దరు కార్మికులును అరఫర్లాంగువరకు నేల అడుగున ఆ మురుగుకాల్వలో కొట్టుకొనిపోయిరి. కొలదినిమిషములలోనే ఒక వడ్డెవాడు శానిటరీ ఇనస్పెక్టరుగారిని పైకి లాగెను. ఆ వడ్డెనుసిమియే ధైర్యముచేసి మురుగుకాల్వయొక్క మరొక ద్వారము గుండా లోనికి ప్రవేశించి ఆ యిద్దరు కార్మికులను పైకి తీసెను. ఇంతలో డాక్టరు టి. యన్. వెంకటేశమ్‌గారు అచటికి వచ్చి ఆ కార్మికులకు కొన్ని ఇంజెక్షన్లు యిచ్చిరి. ఒక కార్మికుడు ప్రమాదస్థితిలో నుండుటవల్ల అతనిని ఉదయము 9½ గంటలకు గవర్నమెంటు ఆసుపత్రికి చేర్చిరి. ఇద్దరు కార్మికులున్ను యిప్పుడు కొంచెము స్వస్థత చెందుచున్నారు. ఈ కార్మికులకు సేవాసహాయము చేయుటకు మ్యునిసిపలు హెల్తుఆఫీసరు, టి. టి. వీరరాఘవనుగారు (మ్యునిసిపలు కవున్సిలరు) సర్కిలు ఇనస్పెక్టరుగారును హాజరైయుండిరి.

కాయిద్దరు ఆఫీసర్లు మినహాగా మిగిలిన అందరు సమ్మెలో పాల్గొనుచున్నారు.

గుత్తి

గుత్తి, డిసెం 18: ఈపట్టణము లోని ఎన్. జి. ఓ. లు యీనెల 15, 16 తేదీలందు సమ్మెచేసి 17 తే అందరును ఆఫీసులకువెళ్లిరి.

కడప

కడప, డిశం 18: ఈరోజున, రెవన్యూ శాఖలోని 250 ఉద్యోగులకు సస్పెంషన్ ఉత్తరువులు జారీ కాబడెను. 10 మంది మాజీ మిలటరీవారు కలెక్టర్ ఆఫీసులో చేర్చుకొనబడిరి. సెలవులో ఉన్న 20 మంది అప్పర్ డివిజన్ గుమాస్తాలు, యిద్దరు డెప్యూటీ తాసిల్దార్లు ఒక తాసిల్దారుగారు సెలవునుండి రప్పింపబడిరి.

అనంతపురం

అనంతపురం, డిసెంబర్ 18: ఎన్. జి. ఓల సమ్మె నందర్భమున యీ పట్టణంలో ఒకనెల రోజులపాటు 144 వ సెక్షన్ అమలు జరుపబడెను.

మార్కాపురం

మార్కాపురం, డిసెంబర్ 17: ఈనెల 15 వ ప్రారంభింపబడిన ఎన్. జి. ఓల సమ్మె యింకా కొనసాగింపబడుచున్నది. ఈ పట్టణంలోని ఎన్. జి. ఓ. లలో దాదాపు 75% మంది సమ్మెలో పాల్గొనుచున్నారు. జిల్లా మునిసిఫ్ జనాబ్ మహమ్మద్‌ఖాన్‌గారు తమకోర్టులో సమ్మెచేసిన ఉద్యోగులకు బర్తరఫ్ నోటీసులుఅందచేసిరి.

కాకినాడ

కాకినాడ, డిసెంబరు 17: ఈపట్టణములోని ఎన్. జి. ఓ.ల సమ్మెలో ఎటువంటి మార్పులేదు. సమ్మెసందర్భమున ఊరేగింపులు, బహిరంగసభలు జరుగుటను నిషేధించుచు తూర్పు గోదావరిజిల్లా కలక్టరుగారు 144 వ సెక్షనును యీ పట్టణములో అమలు పరచిరి.

ఆంధ్రవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తున్న మద్రాసుగవర్నర్ సర్ ఆర్థిబోల్డ్ నై, జయపురం మహారాజా విక్రమదేవవర్మగారు, గవర్నర్ సతి, వైస్‌ఛాన్సలర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు వేదికపై ఆసీనులై వున్నారు.

కాశ్మీరు దండయాత్ర

ఆంగ్లేయుడు ఆఫ్‌గనులను ప్రోత్సహించిన వైను

'ఇండియా వ్యవహారములలో మీరు ప్రవేశి కలిగించకూడదు. అచ్చట సంక్షోభము ప్రబలియుండుటచే ఈ సంవత్సరము మీరు ఇండియాకు వెళ్ళవలదు' అని ఆఫ్‌గనిస్థానురాజు జహీర్‌షా తన ప్రజలను కోరియుండగా ఉత్తర వజీరిస్థాన్ రాజకీయ ఆఫీసరను ఒక ఆంగ్లేయుడు కాశ్మీరుపై దండయాత్ర చేయువారిలో చేరవలసినదిగా వారిని ప్రోత్సహించెను' అని లాల్‌మీర్ అను ఒక ఆఫ్‌గను డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలు జి. బి. బలీ గారి యెదుట వాఙ్మూలము సంగుచు వెల్లడించెను. ఈతని మునపైనికులు ఖైదు చేసియుండిరి.

ఆతని వాఙ్మూలము యిట్లున్నది: "ఒక మాసము క్రిందట నేను వేయిమంది ఆఫ్‌గనులతోసహా భారతదేశమునకు బయలుదేరితిని. మా బృందము బయలుదేరుటకు పూర్వము ఆఫ్‌గనిస్థానురాజు ప్రధాన మాలికులను రప్పించుకొనెను. కాబూలు వారు రాజుగారిని దర్శించిరి. ప్రస్తుత సమయమున భారతదేశము సంక్షుభితమై యుండుటచే ఈ సంవత్సరము ఇండియా వెళ్ళవలదని ఆయన వారికి సలహా నిచ్చెను. భారతదేశ వ్యవహారములలో తన ప్రజలు ప్రసక్తి కలిగించుకొనరాదని ఆయన చెప్పెను. రాజుగారి సలహాను పెడచెవిని బెట్టి మేము భారతదేశమునకు బయలుదేరితిమి. గజ్నీనుండి మేము ఖుస్టు వెళ్లితిమి. తరువాత మేము ఉత్తర వజీరిస్థాన్ పొలిటికల్ ఆఫీసరు కార్యస్థానమగు మిరాన్‌షా చేరితిమి. అచ్చట ఆ పొలిటికల్ ఆఫీసరు మమ్ము కలిసికొని భారతదేశ సంఘటనల విషయమై దీర్ఘకాలము ప్రసంగించెను. కాఫిర్లకు ముస్లిములకు యుద్ధం జరుగుచున్నదని, హిందువులు మహమ్మదీయులను నానా హింసలు పెట్టుచున్నారని, ముస్లిమ్ స్త్రీలను లేవదీసుకొని పోవుచున్నారని, మహమ్మదీయులను చంపుచున్నారని ఆయన మాతో చెప్పెను. మిరాన్‌షానుండి మేము కొండజాతివారి ప్రాంతమునకు సరిహద్దువున్న డ్రేసుం డారీ పట్టణమునకువెళ్లి బన్నూజిల్లాలో సావర మేర్పరుచుకొంటిమి. మేము భారతదేశమున కెప్పుడు వచ్చినను ఈకోటలో మమ్ము నిరాయుధులనుచేసి, మేము తిరిగి వచ్చువరకు ఆయుధములను కోటలోనుంచుట ఆచారమై యుండెను కాని ఈసంవత్సరం మా ఆయుధములతో భారతదేశములోనికి ప్రవేశింప నిచ్చిరి. భారత భూభాగములోనికి మేము ప్రవేశింపగానే కొంతమంది ముస్లిమ్‌లీగర్లు మావద్దకువచ్చి ముస్లిములను ఘోరంగా హింసించుచున్నారని చెప్పిరి. అచ్చటినుండి పంజాబునందలి కపాబుకు మమ్ము తీసికొనిపోయిరి. అచ్చట పీక్ ఆఫ్ వా నా మున్నగువారు మా వద్దకువచ్చి కాఫిర్లతో పోరాడవలసినదిగా ఇస్లామ్‌మతం పేర మమ్ముల నుద్బోధించిరి. అచ్చటనుండి మమ్ము వజీరాబాదుకు తీసికొనిపోయిరి. అచట పాకిస్థాను సైనికులు, పోలీసులు, పోలీసు అధికారులు నుండిరి. ఇచ్చట ఆయుధములులేనివారికి ఆయుధము లిచ్చిరి. ఈ విధంగా మా బృందమునందలి ద్వాదశాయులందరు మమ్ము సరిహద్దుననున్న దురాక్రమణవార్గలో చేరిరి." యు. ప్రె.

సభలు-సమావేశాలు

కోస్గి- గృహపరిశ్రమల సంఘపుమహోత్సవము యీనెల 18, 19 లలో తెనాలి. శోధన్ పరిశ్రమాలయములో జరుగును. శ్రీ జె. సి. కుమారప్పగారు అధ్యక్షత వహిస్తారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము యీనెల 17 నుండి జనవరి 2 వ కడమ, తెలూకా. పట్టణపంఘాల అధ్యక్ష కార్యదర్శుల, జిల్లా కాంగ్రెసు అర్గనైజర్ల సమావేశము యీనెల 18 నుండి జనవరి 4 వ కడమ వాయిదావేయ బడినదని శ్రీ బాచిన సుబ్బారావుగారు వ్రాస్తున్నారు.

ఇండియాకు ఆస్ట్రేలియానుంచి గోధుమలు

రెండున్నర కోట్ల బుషెల్స్ సప్లయికి ఒప్పందం

న్యూఢిల్లీ, డిశంబర్ 18: ఈ ఏడాది పంటలోనుండి ఇండియాకు 2 కోట్ల 50 లక్షల బుషెల్సు గోధుమలను అమ్మటానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకరించింది. (బుషెల్సు అంటే 8 గాలనుల కొలత అన్నమాట) బుషెల్ ఒకటికి ధర 18షిల్లింగుల 6 పెన్నీలు వుంటుంది. (ఆస్ట్రేలియా మానం) ఇందులో 25 లక్షల బుషెల్సు పిండిరూపాన వస్తుంది. ఈ 2 కోట్ల 50 లక్షల బుషెల్సునూ ఒక ఏడాది లోగా వాయిదాల ప్రకారం పంపుతారు.

ఈ ఏటిపంట (1947-48) 21 కోట్ల బుషెల్సు అయితే, ఇంకొక 50 లక్షల బుషెల్సును పంపే వీలు కూడా కాంట్రాక్టులో వున్నది.

బ్రిటనుకు ఎగుమతులు

ఆస్ట్రేలియా బ్రిటన్‌కు 8 కోట్ల బుషెల్సు గోధుమలను పంపుతున్నది. ఇండియాకు 18 షిల్లింగుల 6 పెన్నీలకు అమ్ముతున్నప్పటికీ, బ్రిటనుకు మాత్రం 17షిల్లింగులకే అమ్మటానికి ఆస్ట్రేలియా అంగీకరించింది. దానికి ఈ కింది కారణాలు వున్నవి.

(1) బ్రిటన్ ఇండియా కన్నా పెద్ద మొత్తం కొంటున్నది.

(2) ఆస్ట్రేలియానుంచి ఇండియాకు అయే స్టీమరుచార్జీల కన్నా, బ్రిటనుకు అయే చార్జీలు ఎక్కువ. అందుచేత రేవుకు చేరేటప్పటికి రెండు దేశాలకూ వాదాపు ఒకేధర గిట్టవచ్చును.

(3) కెనడా, మిగిలిన దేశాలు ఇచ్చే ధరలలో సగమే బ్రిటన్‌దగ్గర తీసుకుంటున్నప్పుడు స్టర్లింగు కేంద్రమైన ఆ దేశానికి ధరలు తగ్గించవలెనని ఆస్ట్రేలియా అనుకుంటున్నది.

(4) ఇంతేవరకూ తనకు వస్తున్న దిగుమతుల ధరలను పట్టికూడా ఈ ధరలు నిర్ణయించారు. ఇండియా సరుకులు, ముఖ్యముగా ఇనుము, నూనెగింజలు ఆస్ట్రేలియాలో ఇప్పుడు చాల పెద్దధరలు పలుకుతున్నవి.

ఆస్ట్రేలియాతో కంట్రాక్టు

మెల్‌బోరన్, డిసెంబరు 18: ఆస్ట్రేలియా చరిత్రలో గా వింతకొనబడిన గోధుమ కంట్రాక్టు లన్నిటికంటె గొప్పవగు రెండు కంట్రాక్టుల వివరములు నేడిచ్చట ప్రకటింపబడినవి. ఈ కంట్రాక్టుల ద్వారా ఇండియా, మలయా, బ్రిటనులు రాబోవు ఆస్ట్రేలియను గోధుమపంటనుండి అనేకలక్షల బుషెల్సు గోధుమలు కొనును.

భారతదేశము 2 కోట్ల 50 లక్షల బుషెల్సు గోధుమలు, గోధుమపిండి బుషెలుకు 18 షిలింగుల 6 పెన్నీలవంతున (ఆస్ట్రేలియను) కొనును. బ్రిటను 8 కోట్ల బుషెల్సు గోధుమలను బుషెలుకు 17 షిలింగుల చొప్పున (ఆస్ట్రేలియను) ఆస్ట్రేలియా రేవులలో కొనును. బ్రిటిషు కాంట్రాక్టులో, బ్రిటను బాధ్యతవహించుచున్న మలయా మున్నగు దేశములకు, గోధుమపిండి సరఫరాకూడ చేరియున్నది.

ఆస్ట్రేలియా గోధుమపంట 21 కోటి బుషెల్సుకంటె హెచ్చుగా నుండెయెడల బ్రిటనుకు 50 లక్షల బుషెల్సు ఇండియాకు 50 లక్షల బుషెల్సు అదనంగా ప్రత్యేకించుటకు కాంట్రాక్టులో యేర్పాటుకలదు. ఈదేశములో చేదిస్తానను యేదేని అంతర్జాతీయ గోధుమ ఒడంబడికలలో చేరవలసినదనగా కాంట్రాక్టు ధర పునర్విమర్శపరుపూడదానిలో యేర్పాటుకలదు. జనసాంద్రత, మిల్లుబట్టలు, ఆముదపువిత్తులు, ఎల్లగిసె విత్తులు, ఎల్లగిసె నూనె ఆస్ట్రేలియాకు చాలా అవసరమని, వానిని పంపవలెనని కోర ఈకాంట్రాక్టు చేసికొనుటకు రాయబారములు జరిపిన భారత ఆహార వ్యవసాయ బాధ్యవర్గమువారు ఒడంబడిరి. భారతరాయబారవర్గమువారు ఈవిధంగా ఒడంబడుట ఆస్ట్రేలియన్ కామన్‌వెల్త్‌కు అత్యంత ముఖ్యవిషయమని వ్యవసాయశాఖ మంత్రి పోల్డ్గారు చెప్పిరి. అ. ప్రె

విభజన ప్రతిఘటనకు అరబ్బుల వెనుకంజ?

కయిరో, డిసెంబరు 18: "రాజకీయ పరిణామములో మాట్లాడాలంటే పాలస్తీనా విభజన పద్ధతిని అరబ్‌లీగ్ అంగీకరించనూ లేదు. త్రోసిపుచ్చనూ లేదు." అని లీగ్ సమావేశాన్ని పరికించిన నమ్మకమైన పెద్ద మనిషి వాఖ్యానించాడు. "అసహజమైన, అన్యాయమైన పాలస్తీనా విభజనను అరబ్బులు ప్రతిఘటిస్తారు" అని కడచిన రాత్రి లీగ్ సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఉదహరింపబడిన దానిని చూసే యీ ప్రకటన ముఖ్యంగా అరబ్ ప్రసంగానికే ఉద్దేశింపబడినట్లు అభిజ్ఞవర్గాల వారు అభిప్రాయపడుకున్నారు.

అరబ్బులకు అనుకూలంగా ఉండేటట్లు, ముఖ్యంగా విభజన పథకం ప్రకారం యేర్పాటయ్యే యూదురాజ్యంలో అరబ్బులైనారిటీని తగ్గించేటట్లుగా - విభజన పథకాన్ని సవరిస్తే అరబ్బులకు అంగీకారయోగ్యంగా ఉంటుందా? అని కడచిన రాత్రి లీగ్ ప్రకటనదృష్ట్యా కెయిరోలోని రాజకీయవర్గాలవారు ఊహాగానం చేస్తున్నారు. లీగ్ సమావేశానంతరం వెలువడిన ప్రకటన అతివాదులకు ఆశాభంగకరంగాను, మితవాదులకు సుదావహంగాను, ఉన్నది. ఈ ప్రకటనలో లీగ్ సమావేశానికి హాజరైన అరబ్ రాజ్యాల ప్రధానులు చేసిన నిర్ణయాలేమో వెల్లడింపకపోవడం మూలంగా ఆశాభంగం కలిగింది.

అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి అజ్జాం పాషా మాట్లాడుతూ, తాము సమావేశంలో మొత్తం 17 నిర్ణయాలు చేశామని, యీ నిర్ణయాలు వెంటనే అమలుజరుపబడుతాయని, యూదులు స్వప్రయోజనానికి విని యోగించుకొంటారనే సంశయంతో వీటిని రహస్యంగా ఉంచవలసిందనీ అన్నాడు.

అబ్దుల్లా వద్దకు ఇరాక్ ప్రధాని ప్రయాణం

ఇరాక్ ప్రధాని సాయ్ సాలిజాబర్‌ను ప్రసిద్ధ ఇరాక్ రాజకీయవేత్త నూరిఎస్సెడ్ పాషాగారలు, ట్రాన్సుజోర్డాన్ రాజైన అబ్దుల్లాను సందర్శించేందుకు ఈ ఉదయం విమానంలో కెయిరోనుంచి బయలుదేరి అమ్మాన్‌పట్టణానికి వెళుతున్నారు. మళ్లీ యెప్పుడు తీరుబాటుకు వెళతాడో తెలియకుండా రహస్యంగా ఉంచబడింది.

మధ్యప్రాచ్య దేశాలనుంచి నలైసైనిక సామగ్రి సంబంధించిన ఆర్డర్లను బ్రిటిష్ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తుందని, తాము పంపే సైనిక సామగ్రి పాలస్తీనాలో ప్రయోగింపబడకుండా చూచేందుకే యిలా పరిశీలించామని, బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగశాఖా సహాయకార్యదర్శి క్రిస్టోఫర్ హోపర్ మేయో యివ్వాళ కామన్స్ సభలో నల్లడించాడు.

ఐక్యరాజ్య పాలస్తీనా విభజనపట్ల నిరసన తెలపడానికి 48 జనవరి 9 తేదీ పాలస్తీనారోజుగా పరిణమించడానికి ఇండియా జాతీయ ముస్లిం ఫెడరేషన్ నిర్ణయించింది.

బళ్ళారిలో ప్లేగు

బళ్ళారి, డిసెంబరు 17: బళ్ళారిలో ప్లేగు పొడచూపి ఒక వారమైనది. తిరిగి నిన్న, స్థానికులాలాపురమాన్ ప్రాంతములో నలుగు మొదటి ప్లేగు కేసు వచ్చినది.

తూగమ్మఅను 45 సం॥ల స్త్రీ బ్యూబానిక్ ప్లేగుజ్వరముతో బాధపడుచు స్థానిక ప్రభుత్వపు ఆసుపత్రిలో చేర్చబడ

ఆనందోత్సాహాల పునఃప్రాప్తి

పండిత డి. గోపాలాచార్యులవారి

ఆయిరా

గర్భాశయ రోగనివారిణి

చాలకాలంగా గర్భాశయరోగములతో విసిగిపడుచు, మూలపడి మూల్గుచున్న ఆమె నేడు ఆ దుర్గతుల నుండి విముక్తురాలైంది. సుఖాలాలోగ్యమై, వినుటకెరాని విందులు, విలాసములలోపాల్గొంటూ ఉత్సాహపూరిత జీవితమును గడుపుచున్నది.

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్
మదరాసు 17

జ్యువెల్స్‌గల శ్రేష్ఠమయిన వాచీల

స్విస్ మేడ్, నరిమైనవేళ సూచించు, దృఢమైన నిర్మాణం, క్రోమియంకేస్ రు 18/8 శ్రేష్ఠమైన రకం రు 20/8 లేడీస్ సైజు రు 30 నలుపు కలకలు రు. 40/ సుపీరియర్ బ్రైట్ క్రోమియం కేస్ 6 జ్యువెల్స్ రు 38 రోల్డ్‌గోల్డ్ 10 ఏళ్ళ గ్యారంటీ రు. 51 శ్రేష్ఠమయినది రు 53. 15 జ్యువెల్స్ రు. 65 అలారమ్ క్లైమాక్స్ రు 28 శ్రేష్ఠమైనది రు 25. పోస్టేజి అదనం 0-12-0

JUBILEE WATCH CO. (12)
Post Box No. 12213. Calcutta 5

అలసిన నరములను సేద తీర్చుటకు



ప్యాసింగ్ షో ఒకటి కాల్చండి

10 సిగరెట్లు 3 అణాలు

వేలం

మధుర సుందరం అయ్యంగారు

కంపెనీ తాలూకు మంచిస్థితిలో వున్న రెండు గ్యాసు ప్లాంట్లు (Gas Plants) 12-1-1948 తేదీని "ది గోదావరి సెంట్రల్ కో-ఆపరేటివు స్టోర్సు, రాజమండ్రి"యిన్నీసు షెడ్లలో స్టోర్సు ఆవరణలో వేలం వేయబడును పాటదారులు రూ200/-లు అడ్వాన్సు యివ్వవలెను. మిగిలిన షరతులు పాట కాలమందు తెలియజేయబడును. కావలసిన వారు స్థలమును వచ్చి Gas Plants తనిఖీ చేసుకోవచ్చును. పాట ముగింపు కాగానే పాట మొత్తం పూర్తిగా చెల్లించవలెను.

శ్రీ కటారీ,
ది గోదావరి సెంట్రల్ కో-ఆపరేటివు స్టోర్సు, రాజమండ్రి.

లైసెన్సు అవసరంలేదు!

అమెరికన్ మాడల్ పిస్టల్

చాలా తేలికైనది. ఆత్మరక్షణమునకు హానికరముకాని ఆయుధము. ఆరుగుండ్లు కలవాళ్ళవారు దీన్ని అమర్చబడినది. మనమ్యాలకానీ, అడవి మృగాలు కానీ, ఎంతటివారి ధైర్యమున్నా, దీని భయంకర శబ్దానికీ, మెరుపుల్లు గొలిపే నిశ్చేష్టకీ హడలిపోతారు.

నెం 5555 6666 7777 ఒక్కొకటి
ధరలు: రు 6/8 7/8 8/12 షాట్లతో
ఎక్స్ట్రా గుండ్లు 4 డజన్లు రు 5/-
తోలు బెల్టు 1-8 రు 5/-
లూబ్రికేటింగు ఆయిల్ సీసా 1-8 రు 1/4.
INDIA TRADING CO. DARSHMPURWA. KANPUR

నికోటా
కుటుంబ టూత్ పేస్ట్
వాడుము

కుటుంబములోని పొగాకువాసన పోటాను వాడుకును. అది పొగ నూరటను దంతములను తెల్లగాను, ఆరోగ్యముగాను ఉంచును. దంతములను అందవు ఆస్తిగా శతిగల స్త్రీలకు పొగాకువాసన "గాలపుండ్ల"ను తెల్లనరచే విధముగా పోటా శుభ్రపరచి, మెఱుపిడ్చును

పాడావు ప్రతి పొట ఉపాయకులుగా దొరకును



★ పరిశుభ్రము
★ ముఖతాయకము
★ ప్రియదాయకము

తూ. ఆఫ్రికా ప్రభుత్వానికి గాంధీజీ హెచ్చరిక

ప్రార్థనానంతర ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 17: గాంధీమహాత్ముడు నేడు ప్రార్థనానంతరం ఇలా ఉపన్యసించాడు:

పక్షిను పంజాబులో వ్యాపారం విరమించుకొని తూర్పు పంజాబుకు శరణార్థియై వచ్చిన ఒక పంజాబీ మిత్రుడు నాకు ఇటీవల ఒక లేఖ వ్రాశాడు.

తూర్పు పంజాబులో తనకున్న స్వగృహాన్ని అధికారులు ఒక ప్రభుత్వోద్యోగికి అద్దెకిచ్చారనీ, తిరిగి తన ఇంటిని తనకు స్వాధీనం చేయవలసిందని ప్రభుత్వానికి ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయిందనీ, ఎంతో ప్రయత్నం చేసిన మీదట తన ఇంట్లో రెండుగదులు మాత్రం తాను వాడుకోడానికి అనుమతి ఇచ్చారనీ, ఆ మిత్రుడు వ్రాశాడు. కోర్టుకు ఎక్కవలసిన అవసరంలేకుండా తూర్పు పంజాబు ప్రభుత్వం తన గృహాన్ని తనకు మర్యాదగా అప్పగించివేయడం ఉచితంకాదా అని నన్ను ఆతడు ప్రశ్నించాడు. ఆ శరణార్థి ఇంట్లో అద్దెకు ఉన్నది ప్రభుత్వోద్యోగే కాబట్టి అతనిని తొలగించడం సులభం; అధికారులు అతనికి ఇతరత్ర నివాసౌకర్యం కల్పించి, ఇంటిని స్వంతదారుకు అప్పగించివేయడం యుక్తమని నాయభిప్రాయం. కాందిశీకులై వచ్చినవారికి వారి స్వగృహాలను స్వాధీనపరచవలసిందే. కాని, ఖాళీగా ఉన్న ముస్లిం కాందిశీకుల గృహాలను అధికారుల అనుమతి లేకుండా తాళాలు పగలగొట్టి కొందరు హిందూ సిక్కు శరణార్థులు ఆక్రమించుకోడం జరుగుతున్నది. ఈ రువ్వర్తన ఏమాత్రమూ తుంతక్యం కాదు. ఇట్టి శాసనధిక్కారం దేనికి గాని అధిక్కారం చేసినవారికిగాని శ్రేయస్కరం కాజాలదు. రక్తపాతాలు, దోపిడీలు గృహదహనాలు వీటివల్ల ఎవ్వరికీ లాభం కలగదు. పాకిస్థాన్‌లోని ముస్లిం నాయకులు పైకి చెబుతున్న మంచిమాటలు విని మోసపోరాదని, కొందరు నాకు హెచ్చరిక చేస్తున్నారు. పాకిస్థాన్‌లో అల్పసంఖ్యాకవర్గాలు గౌరవంగా బ్రదకడం అసంభవమని వారి అభిప్రాయం. తాము స్థాపించబోయే రాజ్యంలో మత పక్షపాతాలకు తావు ఉండదని కాంగ్రెసువాదులు ఘంటాపథంగా చెబుతూవచ్చారు. కాని నేడు దేశంలో అనేకమంది హిందువులు సిక్కులు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఉభయపక్షాలమధ్య సామరస్యం నెలకొననిపక్షాన, ఏ దేశమూ అభివృద్ధి కాంచలేదు.

మరొక్క స్నేహితుని వద్దనుంచి నాకీ ఉత్తరం వచ్చింది:—

"ప్రాణరక్షణకోసం తప్పనిసరి అయి, మేము ఆగస్టు 17 న లాహోర్‌నుంచి సకుటుంబంగా ఢిల్లీకి తరలిపోయినాము. ఢిల్లీలో ఒక బంధువుఇంట్లో మేమిప్పుడు బసచేసి ఉన్నాము. మేము లాహోర్‌లో మా ఇంట్లో వదిలిపెట్టివచ్చిన సామగ్రిని దుండగులు పూర్తిగా దోచుకున్నారు; పాకిస్థాన్ ప్రభుత్వం మా దుకాణాలను ముస్లింలకివరికో ఇచ్చివేసింది. మా సామాన్లను సరుకులను సురక్షితంగా ఢిల్లీ చేర్పవలసిందని అంతకు చాలాకాలం పూర్వమే సెప్టెంబరు 9-వ తేదీన మేము ఇండియా ప్రభుత్వపు పునరుద్ధరణ శాఖకు అర్జీ పెట్టుకున్నాయి. ఆ అర్జీకి అప్పటినుంచీ ఇప్పటివరకూ సమాధానమే లేదు. లాహోర్‌లోఉన్న మా ఇంటినిదోచుకున్నారనీ, మా దుకాణం ముస్లింలకు అప్పగించబడిందనీ తెలియగానే మా తండ్రిగారు ఢిల్లీనుంచి లాహోర్‌కు పరుగెత్తుకొని వెళ్లారు. స్వగృహాలకు తిరిగివచ్చే కాందిశీకులకు సంపూర్ణ రక్షణ ఇవ్వబడవలెననీ, వర్తక వ్యాపారాదులను సాగించుకోడానికి సర్వవిధ సౌకర్యాలు ఏర్పాటు చేయబడవలెననీ, పాకిస్థాన్ ఇండియా ప్రభుత్వాలు అప్పటికే ఒక ఒప్పందం చేసుకున్నవి. ఆ ఒప్పందాన్ని అనుసరించి మా కార్ఖానాలను తెరవనివ్వవలసిందనీ పని ప్రారంభించడానికి తగిన కాపుదల ఇవ్వవలసిందని మా తండ్రిగారు పాకిస్థాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాని అధికారులు అనుమతి ఇవ్వలేదు; పైపెచ్చు మా కార్ఖానాను 10 మంది ముస్లిం శరణార్థులకు ధర్మం చేయబోతున్నామని చెప్పారు." పాకిస్థాన్ ప్రభుత్వం తమకు తగిన హామీలిచ్చి, వలయు సౌకర్యాలు అన్నీ ఏర్పాటు చేయకమునుపే తొందరపడి స్వగృహాలకు వెళ్లిపోవలసిందని నేను కాందిశీకులకు ఎప్పుడూ చెప్పలేదు. కాని హిందూ సిక్కు శరణార్థుల ఘనరాగమనం కోసం కృషి సల్పుతున్న ముసిం లు కొందరు అయినా పాకిస్థాన్‌లో ఉన్నారన్న విషయం నాకు చాలా సంతోషదాయకం. కాందిశీకుల ప్రత్యావర్తనానికి తరుణం ఇంకా రాలేదు. పరిస్థితులు సానుకూలంగా ఉన్నప్పుడు నేనే తెలియజేస్తాను. పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లి మిగిలిన ముస్లిమేతర శరణార్థుల జట్టులో చేరి, నేను పైన పేర్కొన్న ముస్లిం స్నేహితులుగాని వారు గాక పోతే స్వయంగా నేనేగాని వారికి తోడు కల్పవచ్చును."

అనంతరం గాంధీజీ తూర్పు ఆఫ్రికా భారతీయుల విషయం ఎత్తుకొని ఇలా ప్రసంగించారు:—సిక్కులు ఎన్నో బాధలు కష్టాలుపడి తూర్పు ఆఫ్రికాలో మొదటి రైలుమార్గం నిర్మించారు. దీనికి ప్రతిఫలంగా, ఈనాడు భారతీయ ప్రతికూలమైన కలసబిల్లు ఒకటి తూర్పు ఆఫ్రికాశాసనసభ ఎదుట ప్రభుత్వంచేత ప్రతిపాదించబడింది. యూరోపియన్లు రావడానికి చాలకాలం పూర్వమే భారతీయులు తూర్పు ఆఫ్రికా కు వలస వెళ్లారు. అయితే, వారు స్థానిక ప్రజలను కీడించుకొని తినడానికి అక్కడికి వెళ్లలేదు. స్థానికజనులను మంచిచేసుకొని, దేశసౌభాగ్యంకోసం వారితో కలిసిపాటు పడడానికి వెళ్లారు. ఇటువంటివారిని, ఇతరుల భూమిని అన్యాయాక్రమణ చేసుకోడానికి వచ్చినపరాయి వారినిగా పరిగణించడం ఏమాత్రమూ సబబు కాదు. భారతీయుల తరఫున ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవలసిందిగా కోరుతూ తూర్పు ఆఫ్రికా భారతీయ ప్రతినిధులు నాకూ పండిట్ నెహ్రూకూ విజ్ఞప్తులు పంపారు. భారతదేశం ఈనాడు స్వతంత్రదేశం; స్వజనుయొక్క యోగక్షేమాలకు హానికరమైన ఇటువంటి శాసనాలను స్వతంత్రభారత ప్రభుత్వం సహించజాలదు. ఇట్టి దుశ్శాసనములద్వారా తాము భారతి దేశముయొక్క సభ్యతను పోగొట్టుకోవడం ఎంత అనుచితమో తూర్పుఆఫ్రికా అధికారులు తెలుసుకుంటారని ఆశిస్తున్నాను. తూర్పు ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయుల సహాయార్థం పండిట్ నెహ్రూ సాధ్యమైనదంతా చేస్తానని నాకు విశ్వాసం ఉన్నది."

ఇంగ్లీష్, ఉర్దూల తారతమ్యం

ప్రార్థనసభలో గాంధీజీ వివరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 18: "మీకు ముస్లిలన్నా, ఇంగ్లీషువారన్నా సమానమేకదా! ఆ సందర్భంలో మీరు ఇంగ్లీషుని తొలగించి ఉర్దూను నిలపాలని చూడటం ఏ విధంగా సమర్థించగలరు?" అని ఒకరు గాంధీజీకి ఒక ఉత్తరాన్ని వ్రాశారు. ఇంగ్లీషులో ఇంకా తనకు ఉత్తరాలు రావటం బాధాకరంగా వున్నదని గాంధీజీ అనటం తనకు కష్టంగా వున్నదనీ, తేజ బహదూర్ సప్రూగారు ఉర్దూను మరచిపోలేకపోయినప్పుడు దక్షిణదేశ ప్రజలు ఇంగ్లీషు నేర్చి ఉర్దూ మరచిపోగలరని కూడా ఆయన గాంధీజీని ప్రశ్నించాడు.

ఈ పుత్తర ప్రశ్నలను గాంధీజీ ఈ వేళ ప్రార్థన సమావేశంలో తీసుకొనివచ్చి ఇంగ్లీషు, ఉర్దూలు ఒకటి కాదంటూ ఈ కింది విధంగా వివరించారు:

"ఈ ప్రశ్నలు అడిగినవారికి యథార్థ పరిస్థితులు తెలియనట్లు స్పష్టమవుతున్నది. అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషుకు వున్న స్థానాన్ని ఎవ్వరూ కదలించలేరు. కాని మనకుమాత్రం అది విదేశభాష. ఇండియాలో జాతీయభాష కావటానికి దానికి ఎప్పటికీ అవకాశం లేదు. ఇంగ్లీషువారితో పాటు వారి భాషకూడా మనదేశంలో అధికత్వతను వదులుకొని పోవలసినదే. అదీ కాక తమిళులందరికీ ఇంగ్లీషు వచ్చున్నమాట నిజం కాదు. మద్రాసులో జట్కావాళ్లకెవ్వరికీ ఇంగ్లీషులోచెపితే అర్థంకాలేదు. కాని వచ్చీరాని హిందూస్తానీలో వారు వ్యవహరించకలరు. టి. బి. సప్రూగారికి ఉర్దూ మాతృభాష. దానిని వారు మరవలేకపోవచ్చును. కాని తమిళులకు ఇంగ్లీషు మాతృభాషకాదు

నేను దక్షిణాఫ్రికాలోవున్న 20 ఏళ్ల అనుభవాన్నిపట్టి హిందూస్థానంలో హిందువులూ, ముస్లిములూకలసి సామాన్యంగా వ్యవహరించే భాషమాత్రమే ఇండియాకు జాతీయభాష కాగలదని గుర్తించాను. దానిని ఉర్దూ, నాగరీ లిపులతో వాడవచ్చును. ఉర్దూవాడినవారంతా హిందువులు కాకపోరు. లాలా లజపతిరాయ్‌కి ఉర్దూతప్ప హిందీరాదు. కాని ఆయన చాలా గొప్ప ఆర్యసమాజస్తుడు. అదీకాక ఉర్దూభాష ఇండియాలోనే జన్మించింది. హిందూదేశంలోనే స్థిరనివాసం ఏర్పరచుకున్న ముస్లింరాజులపాలనలో సైనికశిబిరాల్లో మాట్లాడేభాషే ఉర్దూ. ఆసేనికులలోఉన్నవారు మతమేదైనప్పటికీ భారతీయులే. అందుచేత ఉర్దూ మనభాషే. ఉర్దూలో అరబిక్, పర్షియన్ మాటలు ఎక్కువ. హిందీలోతక్కువ. కాని మహాకవితులసీదాస్‌కూడా తన రామాయణంలో కొన్ని పర్షియన్, అరబ్బీ పదాలను నిస్సంకోచంగా వుపయోగించాడు. అటువంటి పవిత్రగ్రంథానికే పనికివచ్చిన భాషకు ఆక్షేపణఏమిటి?

రాష్ట్రీయభాషలు అభివృద్ధి చెందవచ్చును. కాని నాగరీ, ఉర్దూ, లిపులతో వాడేహిందూస్తానీ భాషమాత్రమే జాతీయభాషగావుండకలదు. ఉర్దూనుపరిహరించినమాత్రాన మన భాషకు నిజమైనసేవ నేమీ చేయలేము"

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

అప్లయిడ్ ఫిజిక్సు డిపార్టుమెంట్

తాలూకు, యిన్‌స్ట్రుమెంట్స్ మాన్యుఫాక్చరింగ్ సెక్షనుకు రూ 30-2-60 గ్రేడు మీద, మెకానిక్ టర్నర్ (Mechanic Turner) ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడినవి. అభ్యర్థి, ఆంగ్లము, చదువను, వ్రాయను నేర్చియుండుటకు తోడుగా, వర్క్‌షాపులోని అన్ని యంత్రములమీదను, అనగా, లేతు, షేపర్, మిల్లింగుమెషీను, డ్రిల్ ప్రెస్సు, పాలిషింగ్ లేతు వగైరాల మీద పనిచేయగలిగి యుండవలెను. అతడు పనిని చక్కగాచేయు కుశలతను కలిగియుండవలెను. వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయపు రిజిస్ట్రారుగారికి 10-1-1948 కి పూర్వమే చేరునటుల దరఖాస్తులను పంపవలెను. పరీక్షకు పిలిచినచో, అభ్యర్థి స్వంత ఖర్చులపై రావలెను. (అ చే గ్రేడులో యోగ్యతగలవారికి యెక్కువ ప్రారంభ జీతమీయబడును.)

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్.

టెండరు నోటీసు

ఇందువల్ల తెలుపునది ఏమనగా, 15-1-1948వ తేదీ మొదలు 31-3-1948 తేదీ వరకు ఈ పోర్టుకు చెందిన డ్రెడ్జరులు, టగ్గులు, లాంచిలు మొదలుగనవి మరమ్మతులు చేయుటకు సీలుటెండరులు కాకినాడ పోర్టు ఆఫీసరు వారిచే 2-1-1948 వ తేదీ మధ్యాహ్నము 4 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు ఫారములు, మరమ్మతుల వివరములుగల షెడ్యూలు ఒక సెట్టుకు ఒక రూపాయి చొప్పున రొక్కము కాకినాడ పోర్టు ఆఫీసరువారికి పంపించిన యెడల దొరకును.

ఇతర వివరములకు కాకినాడ పోర్టు ఆఫీసరు వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

పోర్టు ఆఫీసు, ఇ. ఎ. ఎమ్. స్వామి
కాకినాడ, 12-12-1947. పోర్టు ఆఫీసరు.

CATARACT

Try Degon,s "EYE-CURE" (Regd guaranteed, Specific for CATARACT and all other eye-troubles, No risk, Thousand-cured without operation, Safe sure worlds wide reputed and tested, Success guaranteed, Particulars free Price Rs. 3. Postage As. 12 Please Correspond in English.
KAMALA WORKS, (A. P.)
Panchpota, Bengal

మీ విమాన ప్రయాణము

● నిర్ణీతమైన విమాన సర్వీసులు.
కలకత్తా - విశాఖపట్టణము - మద్రాసు - బెంగుళూరు.
● ఎక్కడికైనను ప్రత్యేకముగా యేర్పాటు చేసుకొనవచ్చును.
ఎ యి ర్వే స్ (ఇండియా) లిమిటెడ్,
51, స్ట్రీ ఫెట్ హౌస్, కలకత్తా.

సాండాన్

అన్ని నొప్పులను నిలపును



"రెడీ మేడ్ దుస్తులు"

అందమును - నాణ్యమును - చౌకను - కోరకమారు చిన్న - ఫిట్టే - అరుగ - క్యాలికో, లాల్ మిల్సువైరా, ప్రసిద్ధిగాంచిన మిల్లులబట్టలతో నవీనపద్ధతులపై తయారుచేయించి, చౌకగ విక్రయించుటకు, పేరుగాంచిన ఆముదకలవారి రెడీ మేడ్ దుస్తులు" ధరించి ఆనందించుడు.

మా బ్రాంచిలు: బెజవాడ, ఏలూరులలో (మెయిన్ రోడ్డు.)
పసరుపాటి (పార్కు ఎదుట) పుంగనూరులలో గలవు.

వివరములకు: ముసలకలాస్ డ్రెస్ మాన్యుఫేక్చరింగు కంపెనీ,
ప్రొప్రయిటరు: ము. మృత్యుంజయ, ఏలూరు (ప. గో. జిల్లా.)

మద్రాసుకు చెందిన రాజన్‌గారు జ్ఞప్తికితెచ్చుకొనుచున్నారు...

ఆరోగ్యమునిచ్చే లైఫ్‌బాయ్ అలవాటును మీ జీవితమంతా నుంచుకొనండి. మిమ్మలని, మీ కుటుంబమును అనారోగ్యముండి కాపాడుటకు అది సహాయపడునని ఎల్లప్పుడు నమ్మండి. లైఫ్‌బాయ్‌తో స్నానము చాల హాయిగాకలదనుంటుంది. మరియు రోజంతా అలసి పనిచేసిన తరువాత లైఫ్‌బాయితో స్నానముచేసినచో మీ దేహమునంతట నొక క్రొత్తజీవితము వచ్చినట్లుండుంది.

పిల్లలు లైఫ్‌బాయ్ అలవాటును తప్పకుండ నేర్చుకొనేటట్టు చూడండి. అప్పుడు, దానిలోని ప్రత్యేక ఆరోగ్య మిశ్రమము వారిని దుమ్ము, మురికిదులోని క్రిములనుండి కడిగివేయును. లైఫ్‌బాయ్‌తో తడుగుటకు ఎల్లప్పుడు జాగ్రత్తపడుచుకొనమని వారికి నేర్పండి.

జీవితకాలమంతయు యుపయోగింపవలసిన యోగ్యమైన సబ్బు
లైఫ్‌బాయ్

L. 89-96-40 TL
LEVER BROTHERS (INDIA) LIMITED

ఆకర్షణ!

ఆరోగ్యవిలసితమైన ముఖచికానము తప్పక ఆకర్షించును, పటకాలానబ్బుటకు శరీరమార్దవమును కాపాడుతవి.

Patanwala
PERFUMES & COSMETICS

పేరొందిన అలెంబరీస్ ప్రాడక్టులివిగో అయితే

అవి యింకను కొద్దిగానే సరసరా అమ్ముచున్నవి. సాధ్యమైనంత త్వరలో మా కొనుగోలుదారులకు, చాలినన్ని సరఫరాలు చేయుటకు మా శాయశక్తుల ప్రయత్నించుచున్నాము. అంతవరకు, మీకట అలెంబరీస్ ప్రాడక్టులనడిగి, అదృష్టవశాత్తు అవి లభించినచో, తిరిగి పుష్కలముగా దొరికేవరకు వాటిని జాగ్రతగా వాడుకొనండి

Allenburys

అలెంబరీస్ పుడ్స్ - పీడర్స్ - లిక్విడ్ - హాలిబోరేంజి - జైనిన్ - అమూరా - పానిలెస్ - కాస్టర్ ఆయిల్.

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపితము)
క్లయివు బిల్డింగ్సు, కలకత్తా.

తిరువాడి శ్రీత్యాగబ్రహ్మంగారి సమాధిమందిరము
మద్రాస్, దివ్యక్షేత్ర అర్చన సెంటర్
వారిచే

శ్రీ త్యాగరాజ

తెనుగు నాటకము.

20-12-47 తేది శనివారం
సా॥ 5-45 గంటలకు

వి.పి. హాలులో జరుపబడును

కె.ఎం. కృష్ణమూర్తి, జి.వి. సుబ్రహ్మణ్యం, సి. యమ్. సింగ్, కమలాదేవి, అన్నపూర్ణ, గంగాధరమ్ మున్నగువారు నటింతురు.

టికెట్లు: రూ. 6/-, 3/8/-, 2/4/-, 1/-.

నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

సెకండుగ్రేడు డ్రాఫ్ట్సుమన్ ఉద్యోగమునకు

అర్హతగలవారి వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. స్కేలు రు 50-3-65-2-75. దరఖాస్తులు 25-12-47 తేదీలోగా క్రింద సంతకముచేసినవారికి అందజేయబడవలెను.

డి. సి. బి. వెంకట్రావు,
కమిషనర్.

అమ్మకము

పుమారు 2000 ఘ॥ అ॥ ల కోత

శేకు, బిజా, సాల్, హాల్‌డు కలప అమ్మకము బి. ఎక్. రైల్వే బెల్‌సోంపేవద్ద 16-1-48 శుక్రవారమునాడు ఉ॥ 10 గం॥ లకు ప్రారంభించి జరుగునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

అమ్మకపు షరతులు:

(1) అమ్మకము తేదీనుండి ఒకవారము రోజులులోగా, కొన్న ఖరీదు మొత్తము యావత్తు చెల్లించవలెను. ప్రతి కొనుగోలుదారు, తాను కొనదలచిన ఒక్కొక్కలాటుకు రు 100/-ల వంతున ధరావతు సొమ్ము కట్టవలెను.

ఇతర షరతులు అమ్మకపు సమయమందు చదువబడును. మిగతావివరములు దగువ చిరునామాదారునుండి తెలిసికొనవచ్చును.

(సం.) ఎం. ఎస్. రావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
నార్త్ రాయపూర్ డివిజన్.

అమ్మకము

సరిక్రొత్త ఆయిల్ యింజనులు, కిర్లాస్కర్ "మరత్" "కరమత్" షుగర్ కేన్ క్రషర్సు, స్టాకునుండి వెంటనే ఫ్లయి చేయబడును.

వివరములకు: నోబుల్ కమర్షియల్ కార్పొరేషన్, 31, లింగిచెట్టి వీధి, జి.టి., మద్రాసు. Tele: "RIGIDITY"

బ్రాంచిఆఫీసు: త్రిప్లికేనరోడు, నమక్కాల్ పోస్టు, సేలంజిల్లా.

శ్రీ ధన్వంతరి

రెండవ సంచిక వెలువడినది

దేహధాతు విజ్ఞానము—రోగవిజ్ఞానము—శారీరపాత్యకత, ప్రాచీనవైద్యశాస్త్రము అంటురోగములు- రీములు, ఆయుర్వేద సంస్కరణము.

మొదలైన వివిధవ్యాసములతో, విశేషములతో 10-12-47 తేదీ వెలువడినది.

వెంటనే చందాదారులుగా చేరుడు.

చందా సం॥ 1 కి రు. 5/-

వేటూరి శంకరశాస్త్రి,
సంపాదకుడు - శ్రీధన్వంతరి - మూర్త్యాల (కృష్ణా)

లివర్‌జెన్

లివర్‌ను బాగుగాపనిచేయించు నట్టి టానిక్

స్టాండర్డ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిం., కలకత్తా

జిక్కి కట్టుక

రాబోవు రజస్వలయగిదా
అవిరళము బర్వవధుల
పు డిపుడిదము
గుడ్డిశక్తి రంగు

మద్రాసు సాక్షి ముద్రణ:- ఎం. సి. దలాల్, 100, సైనియప్ప నాయక్ వీధి, జి.టి. మదరాసు.

వ్యవసాయ పరికరాల ఉత్పత్తి

కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరాలు

చెన్నపురి, డిసెంబరు 18: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో నేడు ఆర్. రామకృష్ణయ్యగారి ప్రశ్నకు పౌరాణిక మంత్రికి బదులు మంత్రి మాధవమీనన్‌గారు సమాధానమిచ్చుచూ ముడిసరుకు కొరతవల్ల వ్యవసాయపరికరాలు చెన్నరాష్ట్రంలో చాలినన్ని ఉత్పత్తి కావడం లేదనీ, ముడిసరుకు లేకపోతే చాలినన్ని ఉత్పత్తిచేయుటకు ఫాక్టరీలున్నవనీ, అందువల్ల ప్రభుత్వం స్వయంగా ఫాక్టరీలు స్థాపించనలచలేదనీ చెప్పిరి. చెన్నరాష్ట్రానికి భారత ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం 31000 టన్నులు ఇనుము, ఉక్కు కోటాలోనూ సగం వ్యవసాయ పరికరాల నిమిత్తం నిర్ణయించబడింది. కోటాలో సగంమాత్రమే గత సంవత్సరం ఈ రాష్ట్రానికి వచ్చింది. వచ్చిన దానిలోనే సగాన్ని వ్యవసాయ పరికరాల నిమిత్తం ఫ్యాక్టరీలకు చిన్న ఉత్పత్తిదార్లకు ఇచ్చినారు. ఫాక్టరీలవారు ఇతర దేశాలనుంచి ముడిసరుకును దిగుమతి చేయదలచినచో వారి కట్టి అవకాశమున్నచో, భారత ప్రభుత్వానికి వారు దరఖాస్తు పెట్టుకోవచ్చునీ, అటివరఖాస్తుల మంజూరుకు రాష్ట్రప్రభుత్వం తప్పకుండా సలహా ఇవ్వగలదనీ ఆర్. సూర్యనారాయణరావుగారికి మంత్రి మాధవమీనన్‌గారు చెప్పిరి.

విశాఖజిల్లాలో రేషన్ షాపులు

పరుమర్తి పీఠాధిపతిస్వామిగారికి మంత్రి రాజన్‌గారు విశాఖపట్టణంజిల్లాలో వర్తకులకింద 2082 రేషన్ షాపులు, కోఆపరేటివ్ స్టోర్సుకింద 172 రేషన్ షాపులు ఉన్నవని చెప్పిరి. 1946-47 లో 63 రేషన్ షాపులను వర్తకులవద్దనుండి తీసుకొని కోఆపరేటివ్ స్టోర్సుకు ఇచ్చినారు.

తెలుగుజిల్లాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

శ్రీ బొల్లి నారాయణస్వామినాయుడుగారికి మంత్రి భక్తవత్సలంగారి క్రింది వివరాలు తెలిపినారు.

(1) 1958 లోగా మామ్‌ఖండ్ నుంచి విజయనగరం, విశాఖపట్టణం, రాజమండ్రి బెజవాడలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయు ఏర్పాట్లు (2) బెజవాడనుంచి గుంటూరు, బాపట్ల, ఒంగోలు, (3) విశాఖపట్టణం నుంచి అనకాపల్లి రాజమండ్రినుంచి నాపల్లకోట, చెట్టిపేట, అత్తిలి, ఏలూరు, గుంటూరునుండి నర్సారావుపేటకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాట్లు జరుగుచున్నవి. పైపైన ద్వారా మాచ్ ఖండ్ ప్రాజెక్టులో చెన్నరాష్ట్రానికి చెందవలసిన విద్యుచ్ఛక్తిని విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాలకు సప్లయి చేయబడును.

నెల్లూరులో కట్టనున్న థర్మల్ స్టేషన్ నుంచి గూడూరు, నాయుడుపేటలకు, కావలికి, నాయుడుపేటనుంచి సూళూరుపేట, వెంకటగిరి, కాళహస్తి, పాకాల, ఆర్కోణాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాట్లు చేయబడును.

తుంగభద్రలో నిర్మించబడుచున్న ప్రాజెక్టునుంచి బళ్లారి, గుంటకల్లు, గూటి, తాడిపత్రి, కడప, కోడూరులకు గూటీనుంచి కర్నూలుకు, బళ్లారినుంచి ఆదోని, కర్నూలునుంచి నంద్యాల, గూటీనుంచి అనంతపురం, గింజూపురంనుంచి ధర్మవరానికి సరఫరాచేయు ఏర్పాట్లకును.

తుంగభద్రప్రాజెక్టు పూర్తిఅయ్యేలోగా పైపైన ద్వారా పోలూరునుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడును.

మామ్‌ఖండ్ ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకూ లమ్మసింగ్ ఏర్పాటు పథకమును గురించి ప్రభుత్వం ఆలోచించవలచ లేదు. మామ్‌ఖండ్ స్కీముల్లో విద్యుచ్ఛక్తి పరిమితం. కాబట్టి చెట్టిపేటస్కీమును ప్రభుత్వం అసలు లేపివేసినారు.

నాయుడుపేటలో ప్రారంభదలచిన 4000 కి॥ వాట్ యంత్రాన్ని మధురకు అత్యవసర నిమిత్తం సర్దుబాటుచేసినచ్చించిన.

రైతులు విద్యుచ్ఛక్తి సప్లయి కోరినప్పుడు వారు ఎంతమేరకు గురించి గాదంటే ఇస్తే కాని ఇవ్వనని ప్రభుత్వం చెప్పినట్టు వార్తలు వచ్చినవని మంత్రిగారు ఆర్. సూర్యనారాయణరావుగారికి చెప్పిరి.

చిన్నచిన్న రైతులు అనేకమంది కలసి కోరినచోల ఈ పథకము అంత నిర్బంధంగా విధించబడుటం లేదు.

కమర్షియల్ టాక్సు శాఖ

మదరాసు కమర్షియల్ టాక్సు శాఖను 1948 ఏప్రిలు 1 నుండి నిర్మూలనచేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

చాపనిసంస్థల బిల్లు

విద్యాప్రబోధనాలయ, అభ్యర్థులకు యిచ్చిన భూములు భవనాల్ అన్యాక్రాంతం చేయుటను నిషేధించు చట్టమును మదరాసు ప్రభుత్వంవారు శాసనసభలో ప్రవేశపెట్టవలచిరి.

రాష్ట్రంలో ధాన్యసేకరణ

గరవారంకన్నా హెచ్చలేదు

మదరాసు, డిసెంబరు 17: చెన్నరాజధానిలో యీ వారమున జరిగిన ధాన్యసేకరణ లెక్కల వివరాలు 6 జిల్లాలనుండి యింకా అందలేదు. ఇంతవరకు కొన్ని జిల్లాలనుండి అందియున్న సమాచారం బట్టి చూస్తే యిప్పటికి 6000 టన్నుల బియ్యం వసూలైనట్లు లెక్క తేలియున్నది. మిగిలిన జిల్లాలలో సుమారు 4000 టన్నులవరకు వసూలుకావచ్చునని అధికారుల ఎంచుచున్నారు.

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

చెన్నపట్నం, డిసెంబరు 17: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి విమానములో మద్రాసు వచ్చిరి.

బుచ్చెంపేట కాల్వుల విచారణ ప్రారంభం

చెన్నపురి, డిసెంబరు 17: బుచ్చెంపేట కాల్వుల విచారణ సంఘమువారు యీనెల 20 తేదీని సెక్రటేరియట్‌లో తమ ప్రాథమిక విచారణను ప్రారంభించుదురు. శ్రీయుతులు ప్రకాశం, బి. ఎన్. మూర్తి, మాగంటి బాపినీడు, అబ్బూరి సత్యనారాయణరాజు, గొట్టుముక్కల వెంకన్న గార్లనుండి సాక్ష్యము తీసుకొనబడునని తెలియుచున్నది.

మదరాసు కార్పొరేషను

మదరాసు కార్పొరేషనుసంఘం 16 సాయంకాలం సాధారణసమావేశమునందు, ప్రభుత్వంవారి ఉత్తరువుప్రకారం ఏ. బెంగాలుగవర్నరు సి. రాజగోపాలాచారిగారి 70 వ జన్మదినోత్సవం జరుపుటకు రూ 1000 వెచ్చింప తీర్మానించెను. ఏ విధంగా జరపాలో నిర్ణయించుటకొక ఉపసంఘం నియమింపబడునని మేయరు డా॥ యు. కృష్ణరావుగారు తెలిపిరి.

లంచాలుతిన్న ఉద్యోగులబర్తరఫ్

మదరాసు ప్రభుత్వంవారి 8-7-46 జి. ఓ. ప్రకారం నియమింపబడిన ప్రత్యేక పరిశీలన సిబ్బంది విచారణ ఫలితంగా 1946 సం॥ నందు యీ దిగువ ఉద్యోగులు అవినీతి లంచగొండితనం నేరములకై బర్తరఫ్‌చేయబడిరని ప్రభుత్వం వారు ప్రకటించుచున్నారు:

ఎం. నారాయణయ్యరు-తిరుమంగలం వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటరు; పి.యస్. నారాయణస్వామయ్యరు, ఉటీ సింకోనా శాఖ మేనేజరు; ఛాన్లాన్, గుంటూరు స్కూళ్ల డిప్టీ ఇన్‌స్పెక్టరు; ఎస్. సారంగపాణి అయ్యంగారు, వ. ఆర్కాటు డి. ఇ. ఒ; పి. వెంకట్రామను చెట్టియారు, తాలూకా సప్లయి ఆఫీసరు తిరుచునాపల్లి ఎన్. వి. రామయ్యా, మధుర సబు రిజిస్ట్రారు; కె. జాను, కబురిజిస్ట్రారు, అనంతపూరు; మ. మవులాసాహేబు సబురిజిస్ట్రారు కర్నూలు; వి. కన్నయ్యనాయుడు, బంగ్రోలు ఉ. ఆర్కాడు; దొరస్వామయ్యరు, పోలీసు సబుఇన్‌స్పెక్టరు వ. ఆర్కాటు; షేకు జాఫరు, నెల్లూరు పోలీసుజవానులు; జయరాములు, మహమ్మదు ఖాను, స్వామినాథను, కనకసభాపతి, మరుదాచలం, రామస్వామినాయుడుగార్లు పోలీసు జవానులు.

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, డిశంబరు 17: తెలుగు ప్రాంతాల ఎస్టేటుశిస్తులను న్యాయంగా నిర్ణయించు స్పెషలు అసిస్టెంటుగ సి. పి. కేయిరోడి డిస్ట్రికల్టరుగ నియమింపబడిరి.

డా॥ ఎస్. కృష్ణరావు పంతులుగారు కృష్ణాజిల్లా కలెక్టరుగ నియమింపబడిరి.

ఆర్. శ్రీరంగాచారిగారు కర్నూలు డిస్ట్రికల్టరుగను, ఎం. భూపరాజగారు కర్నూలు టి.డి.సి. గను నియమింపబడిరి.

బి. వెంకట్రామనుగారు మదరాసు ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుకు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఎస్. చామునాయకుగారు, స్పెషల్ అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

డా॥ టి. లక్ష్మీకాంతంగారు సెలవునుండి రాగానే, ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరక్టరుగను, ఎఫ్. ఎస్. హమీదుగారు, ఉత్తర ఆర్కాడుజిల్లా సప్లయి ఆఫీసరుగాను, ఎ. సోమసుందరంగారు బళ్ళారి డిప్టీ కలెక్టరుగాను, ఎక్. రాజగోపాలయ్యంగారు, విశాఖజిల్లా కలెక్టరుగారి పెర్సనలు అసిస్టెంటుగను నియమింపబడిరి.

సి. ఒ. కూకేగారు బి. సి. ఎస్. విద్యా ఆరోగ్యశాఖ జాయింటు కార్యదర్శి రిక్రియేషను అండ్ అడ్వెంచరు కమిటీ కార్యదర్శిగ నియమింపబడిరి.

వి. వీరభద్రరాయ శాస్త్రిగారు, కర్నూలు స్పెషల్ రెవలపుమెంటు ఆఫీసరుగ నియమింపబడిరి.

పి. కృష్ణయ్యగారు, రెవిన్యూశాఖ అసిస్టెంటు కార్యదర్శి డిశంబర్ 16 తేదీ నుండి పింఛనుకి ముందు సెలవుపంగబడిరి.

పి. అన్నుగమదల్యారుగారు రెవిన్యూశాఖ అడిషనల్ కార్యదర్శిగ నియమింపబడిరి.

పట్టణ వార్తలు

రాజాజీ సప్తతి తరువాత జన్మదినోత్సవం ఆట్లీ సందేశం

మద్రాసు, డిసెంబరు 18: రాజాజీ 70 వ జన్మదినోత్సవ సందర్భాన బ్రిటన్ ప్రధానమంత్రి ఆట్లీ ఈ సందేశం పంపాడు: "మీ 70 వ జన్మదినోత్సవ సందర్భాన నా శుభాకాంక్షలు, అభినందనలు మీకు అందజేయ గోరుచున్నాను. భారతదేశ వ్యవహార నిర్వహణలో ధీయుక్తులతో కూడుకున్న మీ అమూల్య సలహా సహాయములు సర్వదా లభ్యమగునట్లుగా భగవంతుడు మీకు దీర్ఘాయువు ప్రసాదించగలడని ఆశిస్తున్నాను."

ఎలక్ట్రికు పనివారి సమ్మె నోటీసు

మదరాసు ఎలక్ట్రికు శాఖకు చెందిన (ఫ్లెక్రరామేటారు, పాపనాశనం, ఆంధ్ర పవరుహౌజుల) పర్కు చార్జి సిబ్బంది కేంద్ర సంఘంవారు 14 తే సమావేశమయి, 22 నెలల నుండి అందోళన చేస్తున్నా ప్రభుత్వంవారు యీపనివారిని పెర్మెనెంటుచేయక, యితర సదుపాయములు చేయనందును, జనవరి 10 తే నుండి సమ్మెచేయ నిశ్చయించిరి. ఆవిషయం యీ 16 తే ప్రభుత్వంవారికి నోటీసు ఒసంగబడెనని సంఘ కార్యదర్శి కె. ఎన్. కృష్ణమూర్తిగారు వ్రాయుచున్నారు.

మంత్రివర్గ సమావేశం

17 సాయంకాలము జరిగిన మదరాసు మంత్రివర్గ సమావేశమునందు పోలీసు ఉద్యోగాలందు ఐ. ఎస్. ఎ. సిపాయీలను (క్రూరకృత్యాల నేరంచేయని వారిని) నియమించుటకు అంగీకరించబడెను.

మద్యనిషేధ ప్రాంతాలందు మద్యంఅవసరమైన వారికి ట్రెజరీ డిస్ట్రికలక్టరులు లైసెన్సులు యివ్వవచ్చని విధించుచు మద్యనిషేధచట్టం సవరింపబడెను.

మరొక దక్షిణాదిస్కీము

తంజావూరునుండి మాయవరం వరకు ఎల్‌క్ట్రికుతీగలు వేయించుటకు రు 24.64 లక్షలు ముందుగను 8 సం॥లలో 27 లక్షల వరకు పేరిగేటట్టి స్కీము మదరాసు ప్రభుత్వంవారు మంజూరు చేసిరి.

డా॥ రాజనుగారు డిశంబర్ 20 నుండి జనవరి 2 వరకు తిరుచునాపల్లి కోయంబత్తూరు జిల్లాలలో సంచారం చేయుదురు.

స్త్రీ మోసం

బార్బర్సు పంతెనవద్ద ట్రాయుకొరకై నిలచియున్న ఒక స్త్రీని యింకొక స్త్రీ చేరవచ్చి, ఆమెముక్కులో నేదో అడ్డుకున్నదని శుభ్రం చేస్తానని చెప్పి, ఒకకాటుకపంటి మసి ముక్కులో వ్రాసెను. అంతనామెకు తెలివితప్పిపోగా చేతనున్న బంగారుగాజులు నగలు దొంగిలించి, పారిపోయెను. పడియున్న ఆమెను యితరులు యిల్లుచేర్చిరి. పోలీసులు దర్యాప్తుచేయుచున్నారు.

గోపాలపురంలో మదరాసు సంగీత కళాశాల 2 వ వార్షికోత్సవం గా॥ పి. వి. రాజమన్నారుగారి అధ్యక్షతను 20 వ తేదీ సాయంకాలం 5 గంటలకు బాలికాపాఠశాలయందు జరుగును. ప్రొఫెసరు పి. సాంబమూర్తిగారు ఉపన్యసింతురు.

బెజవాడలోని శ్రీరామ సుగురుమిల్సు కార్మికులకవు పరిష్కారంచేయ అచటి ఇండిస్ట్రియలు ట్రిబ్యునలు ఆఫీసరు కోరబడెను.

బొంబాయిలో దొంగతనంచేసి, మదరాసులో వాలంటాన్సు రోడ్డుసంకొక హోటలులో బసచేసిన 3 గుర్రు మళయాళీమాజీ సిపాయీలు, రూ. 1000 లు పంతులు పంపకం కుదరక దొమ్ములాడుకొనుచుండగా పోలీసువారు అరెస్టుచేసిరి.

చిత్రకారుల సంఘం

వ. ఇ. చిత్రకారుల సంఘం ప్రథమ వార్షికసభ మ్యూజియంగదనంలో 15-వ తేదీ జరిగినపుడు న్యా॥ వెల్లుగారు అధ్యక్షులుగను, రుక్మిణి దేవి, బాచిలరు, వి. ఆర్. చిత్రగార్లు ఉపాధ్యక్షులుగను, జి. బాబ్బుటెట్సుసు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

శ్రీ ఎన్. జి. రంగాగారి పర్యటన కార్యక్రమం

బెజవాడ, డిసెంబరు 16: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగాగారు, యీనెల 29, 30 తేదీలలో నిజాం, కృష్ణాజిల్లా సరిహద్దులలోను, 31 న బెజవాడలోను, జనవరి 1, 2 తేదీలలో ఒంగోలు, బాపట్ల తాలూకాలలోను పర్యటించెదనని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస సంఘమువారు తెలియజేయుచున్నారు.

రంగాగారి పేరుతో మోసం

బెజవాడ, డిసెంబరు 15: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగాగారి సోదరుని కుమారుడనని చెప్పుకొంటూ ఒకరు కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో మోసంచేస్తున్నట్లు తెలియవచ్చిందనీ, ప్రజలు మోసపోకుందనీ పట్టుకొని దగ్గరనున్న పోలీసుస్టేషనులో వప్పగింత పెట్టవలసిందనీ రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తిచేస్తున్నారు.

ఫ్లెక్సు అయిదు చుక్కల పద్ధతి ననుసరించండి

FLEX

ప్రతిరోజూ, ఎక్కువమంది ప్రజలు ఫ్లెక్సు జోళ్ళను ఉపయోగిస్తున్నారు. కారణం కొత్తగా ఫ్లెక్సు అయిదుచుక్కల ప్రోగ్రాంలో మామూలుగా అన్ని అవసరాలకూ పనికివచ్చే అనేకరకాల జోళ్ళువున్నవి, పురాతనమైన ఫ్లెక్సు పేరుతో ఫ్లెక్సు జోళ్ళు మంచి జోళ్ళు,అన్ని అసలు ఫ్లెక్సు జోళ్ళనిజాద ఫ్లెక్సుపేరు, ధర ముద్రించబడినవి. సరియైన ధరలో పూర్తిగానమ్మకమైన జోళ్లు కొరకు ఫ్లెక్సునే అడగండి.

★ కొత్త స్టైల్సు
★ కొత్త డిజైనులు
★ కొత్త పద్ధతులు
★ కొత్త మాదిరులు
★ కొత్త ధరలు

చీఫ్ ఫ్లెక్సు ఏజంట్లు
భల్లా మా కంపెనీ,
మెస్టర్ రోడు, కాన్పూరు.

ఫ్లెక్సు
గ్రాడ్యుయేట్ బ్రాండ్
ఆక్సుఫర్డు జోళ్ళు
పేరొందిన ఎక్. డబ్ల్యు. టి. ట్రావెల్ గుడ్సు తయారుచేయువారిచే నిర్మింపబడినవి.

నార్తు వెస్టు టానరీ కంపెని, కాన్పూరు.

వ్యాధిని చేరనీయని సహజనిరోధకశక్తి మీకున్నదా?



అంటురోగాలన్నీ మిమ్ములను దాటిపోతుంటవా - లేక మీకు జలుబు, దగ్గు, ఇన్‌ఫ్లూయెంజా ఇంకా ఇండియాలో ఎక్కువగా వ్యాపించి ఉండే ఇతర తీవ్రతరమైన వ్యాధులు వస్తూ ఉంటవా? దేహంలో విటమిను ఏ లేకపోతే రోగాలు ఆదేహాన్ని వెంటాడుతవి. ఈ విటమిను లేని దేహానికి వ్యాధిని నిరోధించే శక్తి ఇతర సాధారణదేహానికన్నా చాలా తక్కువగా ఉంటుంది. అయితే, ఒకసారి గనుక మీదేహంలోకి తగినంత విటమిను ఏ చేరితే మీరు ఖులాసాగా, దృఢంగా చురుకుగా ఉంటటమే కాకుండా, గొంతువరకు రోగములనుంచి విముక్తి పొందుతారు. ఈరోగవిముక్తి అనేది ఆరోగ్యవిషయంలో చాలా విలువయిన రహస్యంగదూ? విటమిను-ఏ సమృద్ధిగా ఉన్నదని ప్రసిద్ధికెక్కినవాటిలో క్రూకేస్ హాలిబట్ ఆయిలు ఒకటి. దీనిలో, సాటి కాడ్ లివర్ ఆయిలులో కన్నా 50 రెట్లు ఎక్కువ ఉన్నది. దీనితోపాటు బలాన్నీ, దార్ఢ్యాన్నీ యిచ్చే విటమిను-డి కూడా కావలసినంత ఉన్నది. అందువల్లనే క్రూకేస్ హాలిబట్ ఆయిలును క్రమపద్ధతిలో పుచ్చుకొన్నవారికి వ్యాధులను చేరనీయని సహజనిరోధకశక్తి ఉంటుంది. ఏ కొద్ది అంటువ్యాధికి భయపడనవసరంలేదు. ఇదిపుచ్చుకొనటంలేక, మీరు, మీ స్వయంగా మీపిల్లలు ఈ అద్భుతరసాయనాన్ని కొంతకాలం పుచ్చుకొని తగినంత నిరోధకశక్తి నిస్సందేహంగా ఉండేటట్లు చేసుకొనండి.



CROOKES
HALIBUT OIL
సహజనిరోధకశక్తికి క్రూక్స్ హాలిబట్!

కేమిస్టులందరిదగ్గరా అన్ని మంచి స్టోర్లలోను సర్వత్రా లభ్యము.

CLY 1

నశ్యములో నాణ్యమైనది పట్టండి నశ్యము!
అందులో శ్రేష్ఠమైనది
అప్పాదురై నశ్యము!
45 సంవత్సరములుగ ప్రఖ్యాతి పొందిన నశ్యము.
ఏ. అప్పాదురై మొదలియార్ & సన్స్
నశ్యం వ్యాపారస్తులు, పోస్టుబాక్సు, నం 139,
55, ఆచారప్పన్ వీధి, — మధురై.

కావలెను

గుంటూరు మెడికల్ కాలేజి

గుంటూరు మెడికల్ కాలేజీయందు అనాటమీ, ఫిజియాలజీలలో మెడికల్ డెమాన్‌స్ట్రేటర్ల ఉద్యోగములకు అర్హత కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు రు 150-10-200 లు. మరి తెలివివరములకు, 9-12-47 తేదీ ఫార్టు సెంట్ జార్జి గెజిటు పార్టు 1-బి చూచుకొనవలెను.

C. Vareed, Principal.

కావలెను

చిత్తూరు మునిసిపాలిటీ

ఒక 1st. Class ఉత్తీర్ణుడైన వాక్సినేటర్, నాలుగుమాసములపనికి కావలెను. జీతము నెల 1-కి రూ. 40/- మరియు భా.18/- మరియు రు. 4/- అప్లికేషనులు యీరోజు కనపరచినవారికి 25-12-47 తేదీలోగా పంపవలెను.

మునిసిపల్ హెల్త్ ఆఫీసర్.

లిల్లీ టాయిలెట్ పౌడరు

ప్రతిచోట దొరకును

Manufacturers
RATNA TOILET WORKS,
Seenumudali St., G.T., Madras

వెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయవక్కరలేదు. ఆయుర్వేదచికిత్స తెల్లని రంగును మార్చి కార్యక్షమముగా వెంట్రుకలకు వలువు విచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తైలపు కొంచపై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది పెదడుకు కంటికి మంచి పోషణ విచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya,
No. 18, P. O. Katri Sarai, (Gaya)

కార్‌బైడ్ ఆఫ్ కాల్షియం

దిగుమతి దారులు

RADHAKANTO DOSS & SONS Ltd
Glassware, Enamelware, Lampware
Cutlery & Aluminium Dealers
211, Old China Bazar St., CALCUTTA

మేలురకం రిస్టువాచీలు

స్విస్ మేడ్. గొప్ప పనితనము. ప్రతీది 3 ఏళ్ల గ్యారంటీ. బొమ్మలో కన్న అందంగావుంటుంది. ప్రతివాడి అందమైన పెట్టెలోగాని ప్లాస్టిక్ పట్టీతో గాని, చెయినుతోగాని సప్లయ చేయబడును.

S. 1

గుండ్రం లేక చతురం క్రోమియంకేసు రు.20/-
.. మేలురకం రు. 24/-
బల్లపరుపు ఆకారం క్రోమియం కేసు 4 రాళ్లు రు. 30/-
మేలురకం 7 రాళ్లు రు. 38/-
రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి 5 రాళ్లు) రు. 55/-
15 రాళ్లు స్టెయిన్‌లెస్ రు 42/-
.. రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి) రు. 75/-

S. 2



(రెక్టాంగులర్ లేక టాన్యూ ఆకారము)
క్రైట్‌క్రోమియం కేసు 4 రాళ్లు రు. 38/-
.. మేలురకం 5 రాళ్లు రు. 40/-
.. ... 7 రాళ్లు రు. 44/-
రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి 5 రాళ్లు) రు. 58/-
15 రాళ్లు స్టెయిన్‌లెస్ స్టీల్ రు. 70/-
.. రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి) రు. 85/-

S 3



(వంకర ఆకారము)
క్రైట్‌క్రోమియం కేసు 4 రాళ్లు రు. 40/-
మేలురకం 5 రాళ్లు రు. 42/-
.. 7 రాళ్లు రు. 46/-
రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి 5 రాళ్లు) రు. 60/-
15 రాళ్లు స్టెయిన్‌లెస్‌స్టీల్ రు. 72/-
.. రోల్డ్‌గోల్డు (10 ఏళ్ల గ్యారంటి) రు. 88/-

పైవాటిలో స్త్రీల వైజాకు వేనిపైనా 12½% అదనము. ప్యాకింగు. పోస్టేజి రు.0-12-0 అదనము. ఏరెండింటి ఆర్డరుపైనా ఉచితము. ఆర్డరు వంపునపుడు వాచి నెంబరు ఉదహరించండి.

జాబులన్నియు ఇంగ్లీషులో వుండాలి.

DRAGON WATCH Co., (A.P.)
Box No. 11419, Calcutta 6

ఆలమందలో తుపాకీ కాల్పులు

ఒక రైతు మరణం

విశాఖపట్నం, డిసెంబరు 18: విశాఖ జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు అప్పారావుగారిట్లు వ్రాయుచున్నారు:-

విశాఖపట్నంజిల్లా కోటతాలూకా. ఆలమందలో మొఖాసాదారు ధూముల నుండి రైతులను బలాత్కారముచేసి పడల గొట్టుటకు ప్రయత్నించెను. రైతులు అందుకు సమ్మతింపక ప్రతిఘటించిరి. అంతట తుపాకులు కాల్చబడెను. అందు మూలంగా బుందారునూరి అను రైతు మరణించెను 8 మందికి గాయములయ్యెను. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

హైదరాబాదునకు వైద్యసహాయం

డా॥ పి. గురుమూర్తిగారు ఇండియను మెడికలు అసోసియేషను ఉపాధ్యక్షులు యిట్లు విన్నవించుచున్నారు:—

హైదరాబాదులో రాజకీయసంక్షోభం వలన అనేకమంది పేదజనులు మనరాష్ట్రంలో చేరువప్రదేశములకు వేలాదిగా వస్తున్నారు. ఇండ్లుపోయి, ఆకలితో అనేక బాధలుపడుతున్నారు. వారి బిడ్డలకు మలేరియా, ఉబ్బసముమున్నగు దీర్ఘవ్యాధులు పీడిస్తున్నవి. కనుక ఇండియను మెడికలు అసోసియేషను ఆంధ్రశాఖవారు విశాఖపట్నంలో సమావేశమయి, హైదరాబాదు కాందిశీకుల వైద్యసహాయసంఘమును స్థాపించిరి. దీనికి అన్ని వైద్యసంఘములు తోడ్పడుచున్నవి.

బెజవాడలో (1) లచ్చిపేట (2) మార్వాడీసత్రమునందు, రెండు చికిత్సాలయములు నెలకొల్పబడినవి. ఇటీవ 3,000 మంది కాందిశీకులున్నారు.

మనగాలకు కొందరు తుపాకి గుండు దెబ్బలు తగిలి శస్త్రచికిత్స అవసరమయిన వారు వచ్చిరి. వారికి డా॥ రామదాసుగారు, ఒక కంపౌండరు, ఒక నర్సు ప్రశంసార్హమగుసహాయము చేయుచున్నారు.

గన్నవరంలో సుమారు 900 మంది కాందిశీకులు గలరు. అన్నిసెంటరులందు వైద్యచికిత్సకార్యం నానాటికి పెరిగిపోతున్నది. ఈ కాందిశీకులు తిరిగి సంస్థానంలోనికి పోవుటకు కొన్నిసెలలు పట్టవచ్చును. ఇంతవరకు వైద్యులే యీపనికి కావలసిన ధనసహాయం సంపాదించిరి. కాని ఎల్లకాలం అట్లే జరుగనేరదు. మందులకయే ఖర్చు కొంతవరకే ప్రభుత్వం వారు భరించుచున్నారు. నెలకు రు. 4000 ఖర్చగును.

కావున ప్రభుత్వంవారు, ప్రజలు దయార్ద్రహృదయులును తమకు విలయిన సహాయంచేసి, కార్యం జయప్రద మొనరింప గోరుచున్నాను.

'పత్రికపై నిషేధం'

గుంటూరునుంచి వెలువడే 'ఆంధ్ర రిపబ్లిక్' ను నిజాంప్రభుత్వం నిషేధించింది.

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశము

బెజవాడ, డిసెంబరు, 16: ఆంధ్ర రాష్ట్రకిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశము, రాయలసీమ వర్కర్లు సమావేశము ఈ 20 వ చిత్తూరుజిల్లా చంద్రగిరిలో జరుగును.

గ్రంథాలయ సంఘం ప్రత్యేక సమావేశం

పటమటలంక, డిసెంబరు 17: గ్రంథాలయ శాసనమును పరిశీలించి అవసరమైన మార్పులను సూచించునిమిత్తము 1948 జనవరి మాసములో ఆంధ్రదేశ ప్రత్యేక గ్రంథాలయ మహాసభను జరుపు ప్రయత్నము చేయుచున్నాము. దీనికి తమ ప్రతినిధులను పంపదలచిన గ్రంథాలయములవారు "కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, పటమటలంక (వయా) బెజవాడ" చిరునామాకు వెంటనే తెలుప ప్రార్థన అని పాతూరి నాగభూషణం గారు వ్రాస్తున్నారు.

లేపల్లె

లేపల్లె, డిశెంబరు 9: ఈపట్టణ ముస్లిం లీగు అధ్యక్షుడు జనాబ్ అసదుల్లాబేగ్ సాహెబుగారు తమపదవికి రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో ప్రాథమిక సభ్యుడుగా చేరారు. వీరితోబాటు యింకా 70 మంది లీగర్లు తమ సభ్యత్వములకు రాజీనామాయిచ్చి కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులుగా చేరారు.

ఆకలి లేమికి కారణములు

పసుచు ఆడపిల్లలలోను, వయసువచ్చిన స్త్రీలలోను, వారి వారి మనః పరిశ్రమ, విచారములను బట్టి లివర్లు వివిధములుగా పని చేయుచుండును. చెడిన లివరును లివర్ డైట్ తప్పకుండ చక్కపరచును. అయితే మనః పరిశ్రమకు, విచారమునకు అది మీరూ, మీ తల్లిదండ్రులు పరిష్కరింపలసిన సమస్య.

గవర్నరు దంపతుల ఉత్తరవిశాఖ పర్యటనం

చికాకోల్, డిసెంబరు 18: మద్రాసు గవర్నరు దంపతులు జయపురంనుంచి బయలుదేరి సాలూరు విచ్చేసిరి. మద్రాసు వెళ్ళేరుఫండుకు యిచట రు 10,000 లు గవర్నరుగారికి సమర్పించబడెను. రాజాంలో బోర్డు హైస్కూలుకు గవర్నరుగారు శంకుస్థాపన చేసిరి ఇక్కడ లేడీ సైగారికి బొబ్బిలివీణా ప్రభృతులు రూ 10,000 వెళ్ళేరు ఫండునిమిత్తమై యిచ్చిరి. గవర్నరుగారికి చికాకోలు మ్యునిసిపాలిటీ సన్మానపత్రమును సమర్పించెను. ఉత్తర విశాఖ జిల్లానుంచి బొబ్బిలి, సాలూరు పార్వతీపురం తాలూకాలను ఘనసహాయించరాదనియు అలా మినహాయిస్తే ఉత్తర విశాఖజిల్లా చిన్నదగుననియు ఉత్తరవిశాఖ దక్షిణవిశాఖ సమానంగా ఉంచేటట్లు చూడవలెననియు ఆ సన్మానపత్రంలో విన్నవించిరి.

గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ నొకటి చికాకోలునందు ఏర్పాటు చేయవలెననియు కళింగపట్నం రేవునుండి చికాకోలు రోడ్డుమీదుగా బ్రాడ్‌గేజి రైలు వేయవలెననియు కోరిరి. గవర్నరుగారు తాను యీ విషయములలో హామీఏమీ ప్రస్తుతం యివ్వజాలమన్నారు.

వైజ్ఞానిక ఫండుకు రూ 15,000 సమర్పింపబడెను. శిశురక్షణ ప్రసూతి వైద్యశాలల నిమిత్తము యీ ద్రవ్యము వినియోగింప బడునని చెప్పిరి. ఇచట ఏర్పాటు చేయబడిన వ్యవసాయ ప్రదర్శనమును చూచి గవర్నరుసతి హైస్కూలు ఆవరణలో కొబ్బరిమొక్క నొకటి నాటెను. అటుపిమ్మట గవర్నరుదంపతులు పిట్టిలవలకు వెళ్లిరి. (స్వ. వి.)

చికాకోలులో గవర్నరు ఉపన్యాసం

చికాకోల్, డిసెంబరు 12: చికాకోలుకు గవర్నరు విచ్చేసిన సందర్భమున చికాకోల్ మునిసిపాలిటీ వారొక సన్మానపత్రమును గవర్నరుకు సమర్పించిరి. అందుకు ప్రత్యుత్తరమొసంగుచు గవర్నరుగారిట్లు చెప్పిరి. విశాఖజిల్లా విభజనచేయబడును. ఉత్తర విశాఖజిల్లాకు ముఖ్యపట్టణము యెక్కడ ఏర్పాటు కావలెననే విషయమై త్వరలోనే అంత్యనిర్ణయము చేయబడును. ఈ అంత్యనిర్ణయము మీకు ఆశాభంగకరముగా నుండదు. ఏనిర్ణయము చేయబడినప్పటికి మీరు దానిని విమర్శించి మీ అభిప్రాయమును మీరు తెలియజేయవచ్చును. కనుక కొలదిదినములు మీరు ఓపిక పట్టవలెను.

రాజ్యాలలో గవర్నరుగారు జిల్లాబోర్డు హైస్కూలు శంకుస్థాపనోత్సవం జరుపుచుయిలా చెప్పారు. భారతదేశములో మహానగరములనదగినవి లేవు. కాని గ్రామాలెక్కువ. గ్రామవాసుల అవసరాలలేమి లోనికొని వారి సదుపాయములకై ధనం ప్రత్యేకింపబడునట్లుగా మాటకై నేను యీసంచారము చేయుచున్నాను. గ్రామవాసులు ప్రభుత్వాన్ని యెక్కువ ధనసహాయం కోరక స్వయం సహాయం మీదనే యెక్కువగా ఆధారపడుచున్నందుకు అభినందించుచున్నాను.

ఆంగ్‌సాన్ హత్యకేసు విచారణ

యుసాపక్షాన బామాసాక్ష్యం

రంగూన్, డిశెంబర్ 17 : జపాన్‌వారికి అండగావుండి బర్మాను పాలించిన మాజీ ప్రధాని బామా ఈవేళ ఆంగ్‌సాన్ హత్యకేసు విచారణలో, నిందితుడయిన యుసాపక్షాన సాక్ష్యం ఇచ్చాడు. బామా, ఇదివరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో సభ్యుడుగావున్న థాకిన్ బాసేన్‌లు యుసాకు అనుకూలంగా సాక్ష్యం ఇచ్చారు. ఇరువురికి సాయుధపోలీసుల కాపలా వున్నది.

క్రైస్తవ మతానుసారం నిజాన్నే చెపుతానని ప్రమాణంచేసి బామా ఈ విధంగా అన్నాడు: "యుసాపక్షమైన మ్యాచిట్ (జాతిని ప్రేమించేవారు అని అర్థం) పార్టీ రాజకీయాల్లో బౌద్ధవ్యవహారానికి అనుకూలంగా లేదనే నాబిశ్వాసం."

"జపాన్ ఆక్రమణకాలంలో నీప్రభుత్వంలో మ్యాచిట్‌పార్టీ ప్రతినిధి ఉన్నాడా?"అని ప్రభుత్వ న్యాయవాది ప్రశ్నించాడు. దానికి బామా మండిపడి, "జపాన్ ఆక్రమణకాలం అనేది లేనేలేదు. జపాన్‌వారు కొద్దిసెలలుమాత్రమే ఆక్రమించివున్నారు. కాని తరవాత నాప్రభుత్వమే దేశాన్ని పాలించింది. 1942 జులైనుంచి 1945 మే వరకు, ఒక మ్యాచిట్ పార్టీ సభ్యుడు నామంత్రివర్గంలో ఉండేవాడు. బర్మా రాజకీయ నాయకులకు తమ అనుచరులకు తమ ఇళ్ళలోనే ఆతిథ్యం ఇవ్వడం అలవాటు. యుసా అనుచరులు కూడా అట్లా వున్నారని వినటమే తప్ప ప్రత్యక్షంగా నాకేమీ తెలియదు."

థాకిన్ బాసేన్ కూడా మ్యాచిట్ పార్టీ చట్టబద్ధమైన మార్గాల ద్వారానే వ్యవహరిస్తుందని తన నమ్మకమని సాక్ష్యం ఇచ్చాడు. క్రౌన్‌పరీక్షలో తాను ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య మంటేలికి వ్యతిరేక పక్షాలను కలిపి ఒక పార్టీగ నిర్మించాలని ప్రయత్నించినట్లు తెలియచేశాడు. బామా, బాసేన్‌లను ప్రభుత్వాన్ని కూలదోయ ప్రయత్నించారనే నేరం మీద విచారణ చేయబోతున్నారు.

యుసా భార్య తనకు తనభర్త రాజకీయాలను గురించి ఏమీ తెలియదని చెప్పినది. క్రిస్మస్ తరవాత తీర్పు చెపుతారని ఎడ్వకేట్ జనరల్ ప్రకటించాడు. విచారణకు చాలమంది లా విద్యార్థులు హాజరైనారు.

'జమీందారీ బిల్లు ప్రాథమికసూత్రములలో మారదు'

మద్రాసు రెవెన్యూమంత్రి ప్రకటన

చెన్నపట్నం, డిశెంబరు 19: మద్రాసు ప్రభుత్వ రెవెన్యూమంత్రి ఢిల్లీలో రెవెన్యూ మంత్రుల సభనుంచి వచ్చినమీదట ఈ ప్రకటన చేసినారు:—

రాజేంద్రప్రసాదుగారు ప్రారంభించిన రెవెన్యూమంత్రుల సభవారు భారతదేశములోని జమీందారీల విషయములో అవలంబించవలసిన పద్ధతిని గూర్చి చర్చించిరి. అటుల శిస్తు పుచ్చుకొను సంస్థలను రద్దు చేయవలసినదని ఏకగ్రీవమగు నిర్ణయమునకు వచ్చిరి. రెవెన్యూమంత్రులు ఆయారాష్ట్రములలోని జమీందారీ రద్దువిధానముల వివరించిరి. రాష్ట్రరాష్ట్రమునకు పరిస్థితులలో వ్యత్యాసముండుటచేత మొత్తము పరిహారమిచ్చుటలోగాని ఒక ప్రాతిపదిక తీసుకొని గుణకారము చేయుటలోగాని ఏకపద్ధతి అవలంబించుటకు వీలులేదని నిర్ణయించిరి.

జమీందారీల రద్దుకు పూర్వమే రైతులకు పరిహారమిచ్చుటతో మద్రాసు విధానము ఒక్కటిమే ప్రారంభించుచున్నదని సర్వత్రా అంగీకరించబడినది. బీహారు బిల్లు మున్నగు ఇతర రాష్ట్రముల బిల్లులు జమీందారీల రద్దును సంకల్పించినవే కాని తక్షణమే రైతులకు సహాయమొనర్చుటకు తలపెట్టలేదు. అయితే మద్రాసులోవలె అచ్చట పన్నును జమీందారులు ఇంతవింతలుగా పెంచలేదు. అందుకే వారు తక్షణ సహాయమునకు పూనుకొనవలసి రాలేదు. అయితే జమీందారీల రద్దు అనంతరము అవలంబించవలసిన భూమిసంస్కరణలగూర్చి చర్చ కేంద్రీకరించబడెను. రద్దు అనంతరము ఏఏరాష్ట్రము ఎట్టివిధానము నవలంబించునో ఆయారాష్ట్రముల వారు విశదీకరించిరి. ఒక రాష్ట్రమువారు సహకారపద్ధతిన భూమిని ఆర్థికముగ లాభకరమగునట్లు పంచుటకు పథకముల తయారుచేయుచున్నారు. మరొకరాష్ట్రమువారు రైతే భూమికి హక్కుదారుడు అనుపద్ధతిన విధానముల తయారు చేయుచున్నారు. ఈవిషయములన్నిటినీ పరిశీలించుటకు మూడు మాసములలో నివేదికను సమర్పించుటకు కాంగ్రెసు అధ్యక్షుడు ఒక అనుభవజ్ఞసంఘమును నియమించుచున్నారు. మద్రాసు రాష్ట్రమునకు సంబంధించి రద్దు అనంతరవిధానములు తయారుచున్నవి. శాసనసభలో ఈ సంగతి తెలుపబడెను. రద్దు అనంతరము భూమి విధాన సంస్కరణశాసనము త్వరలో రాగలదు. శ్రీ రాఘవేంద్రరావుగారి నివేదిక ప్రచురణ జరిగినవెంటనే మద్రాసు ప్రభుత్వమువారు తమ ప్రతిపాదనల తయారు చెయ్యగలరు.

ప్రాథమికసూత్రములలోమద్రాసువిధానమేమియూ మార్చబడదని కాంగ్రెసు అధ్యక్షకార్యదర్శులతో నేను జరిపిన సంప్రదింపుల ఫలితముగా తెలియచేయుచున్నాను. భూమిశాసనము రైతు లెప్పటినుండియో కోరుచున్నారు. అట్టి సర్వసమగ్రశాసనము అమలుచేయుటలో ఇతర రాష్ట్రములతో చెన్నరాష్ట్రము సమముగా ఉండగలదని ఆశించుచున్నాను. సారములోని, ఉద్దేశ్యములలోగాని ఇతర రాష్ట్రవిధానములకు చెన్నరాష్ట్రము ఎంతమాత్రము వెనుదీయదని విశ్వసించుచున్నాను.

మద్రాసు రేడియో

ఆదివారం, డిసెంబరు 21

మద్రాసు 2. ఉదయం 7-0 స్వాగతం 7-10 తెలుగులోవార్తలు 7-20 రికార్డులు. 8-0 ఇంగ్లీషులోవార్తలు 8-15 రికార్డులు. 8-30 తమిళ కార్యక్రమం. 9-0 రికార్డులు 9-30 ముగింపు.

మధ్యాహ్నం 1-0 ఆర్కెస్ట్రా 1-30 ఇంగ్లీషులోవార్తలు. 2-0 దిల్‌రుబా 2-5 తెలుగులోవార్తలు. 2-10 దిల్‌రుబా 2-15 ఆటవిడుపు: సముద్రపు రాకొమారై—నాటిక. పుట్టినరోజు, ఇద్దరున్నేహితులు ఎలుగుబండి పాటకథ. 5-0 యం. బాలమురళీకృష్ణ 4-0 రికార్డులు. 5-0 ముగింపు.

సాయంకాలం 5-30 చల్లపల్లి రామచంద్రశాస్త్రి. 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు 6-20 మళయాళంలో వార్తలు 6-30 గ్రామస్థులకు పాజహోల్ రికార్డులతో కూర్చిన కథ. 7-15 తెలుగులో వార్తలు. 7-30 వాణి. 7-45 మాతేళ్ల శేషగిరిరావు ఫిడేలు. 8-30 టి.ఎల్. విజయలక్ష్మి. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 రికార్డులు 9-30 రేపటివిశేషాలు.

మద్రాసు (1లో బి. బి. సి. వార్తలు) 9-40 చావలికృష్ణమూర్తి 10-10 రికార్డులు. 10-30 ముగింపు.

సూలు, బట్టల ధరలపై సర్‌ఛార్జి

ఇండియా ప్రభుత్వమువారి నిర్ణయము

న్యూఢిల్లీ, డిసెంబరు 17: కాటన్, టెక్‌స్టయిల్స్ ఈక్వలైజేషను ఫండు ఆర్డినెన్సు ననుసరించి ఇండియా ప్రభుత్వము వారు, నవంబరు 30 తేదీన, తదనంతరము బట్టల మిల్లులలోను, ఫ్యాక్టరీలలోను ఉత్పత్తియగు బట్ట, నూలు ధరలపైనను, ఆ తేదీ అనంతరము ఉడుపులను తయారుచేయుటకు వచ్చు మిల్లులు, ఫ్యాక్టరీలు ఉపయోగించు బట్టపైనను సర్‌ఛార్జీలను నిర్ణయించి యున్నారు.

బట్ట అంటితైనను సర్‌ఛార్జీలను ఉదహరింపబడిన ఫ్యాక్టరీ ధరలో 100 కి 1½ వంతులుగా నుండును.

పడుగు నూలు 30 నంబరు, అంతకంటె యెక్కువ నంబరుగా నున్న బట్ట సందర్భములో, సర్‌ఛార్జు, ఉదహరింపబడిన గరిష్ఠ ఫ్యాక్టరీధరకును, ఒక షెడ్యూలులో గల మాత్రము ననుసరించి గుణించిన ధరకును గల భేదమునకు (ఫ్యాక్టరీ ధర షెడ్యూలు ధరకంటె తక్కువగ నున్నప్పుడు) సమముగా నుండును.

నూలు సందర్భమున, సర్‌ఛార్జీ, ఉదహరింపబడిన గరిష్ఠ ఫ్యాక్టరీ ధరకును ఉత్పత్తిదారువద్దనుండి సరాసరికొన్న యతడు ఉదహరింప వీలగు గరిష్ఠధరకును గల భేదములో సగముగా నుండును.

నలభై నంబరుకు పైబడిన నూలు విషయమున, సర్‌ఛార్జీ ఉదహరింపబడిన ఫ్యాక్టరీ ధరకును ఒక షెడ్యూలులో తెలియదేయబడు ధరకును గల భేదమునకు (ఫ్యాక్టరీ ధర షెడ్యూలు ధరకంటె తక్కువగా నున్నప్పుడు) సమముగా నుండును.

నూలుపై సర్‌ఛార్జీ ఈ క్రింది విధముగా నుండును:—

29 నంబరువరకు, ఆ నంబరుకూడచేరి, పౌనుకు రెండు అణాలు. 30 నుండి 35 నంబరుల వరకు పౌనుకు నాలుగు అణాలు. 36 నుండి 39 వరకు పౌనుకు 6 అణాలు. 40 నుండి 59 నంబరులవరకు పౌనుకు 12 అణాలు. 60 నుండి 80 నంబరు వరకు పౌనుకు ఒక రూపాయి. 60 నుండి 79 నెంబరు వరకు పౌనుకు రూపాయిపావలా. 80 పైబడి పౌనుకు రూ 2-8-0. (అ.ప్రె.)

త్వరలో విడుదల

శ్రీ ఛత్రపతి పిక్చర్సువారి

మహోజ్జ్వల పౌరాణిక తెనుగు చిత్రం.

బాలసరస్వతి * రఘురామయ్య * రామకృష్ణశాస్త్రి
పద్మనాభరావు * కోటిరత్నం * సుందరమ్మ
తదితరులు నటించిన

రాధిక

ఆంధ్రదత్తమండలాలకు:-ప్రమియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్ - బెజవాడ.

మైసూరు స్టేటు:-విజయలక్ష్మి అండ్ కో., 247, గాంధీనగర్ — బెంగుళూరు సిటి.

ఇతర వివరాలకు:- శ్రీ ఛత్రపతి పిక్చర్సు (మద్రాసు) లిమిటెడ్, 4, ఆళ్వారుపేట వీధి — మద్రాసు 18

....పొంగలికి విడుదల.....



ఆంధ్ర, రాయలసీమ, నైజాము డొమినియనలకు ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లు:
చమురియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బెజవాడ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.